بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly **BADAR** Qadian **Telugu**

సంపుటి 3
సంచిక 34
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

23 ఆగష్టు 2018, 11 జుల్ హజ్ 1439 హి.ఖ, 23 జహూర్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمۡرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَوۡلٌ مَّعۡرُوۡفٌ وَّمَغۡفِرَۃٌ خَیۡرٌ مِّنۡ صَدَقَۃٍ یَّتۡبَعُہَاۤ اَذًی ؕ وَاللّٰہُ غَنِیٌّ حَلِیۡمٌ ○

" బాధలకు గురి చేయు దానము కంటే మంచి మాట, క్షమించుట ఉత్తమము. అల్లాహ్ స్వయం పోషకుడు. సహనశీలుడు. "

**(బఖ్రహ్ : 264)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

అల్లాహ్ ఇట్లు నుడివెను. " **ఫలా యుజ్ హిర్ అలా ఘైబిహీ అహదన్ ఇల్లా మనిర్తజా మిర్రసూలిన్**' ' కనుక వాస్తవ హదీసు నిజమైన ప్రవక్తకు తప్పమరేవరికి సంబంధించినచో ఆలోచించుము.? ఇట్టి సమయమును క్రోడికరించువారే ఏదేని వాస్తవ హదీస్‌ను బలహీన హదీసుగా భావించి పొరబడ్డారని చెప్పుట అధర్మమా? లేదా అసత్య హదీసును అల్లాహ్ సత్యమెనరించి పొరపాటు చేసినాడనుట ధర్మమా?.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మూడవ మార్గదర్శక సూత్రము హదీసు. చారిత్రక, నైతిక, శాసన అంశాలను స్పష్టముగా వివరించునవి హదీసులు. ఖుర్ఆన్ జ్ఞానవెంసంగబడని వారు హదీసుకు ఖుర్ఆన్ కంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చురు. యూదులు కూడ తమ హదీసులకే స్థానమిత్తురు. కాని మేము హదీసును ఖుర్ఆన్‌ను, సున్నత్‌ను స్పష్టీకరించునదిగా మాత్రమే భావించెదము. ఖుర్ఆన్ అల్లాహ్ మాటలు, సున్నత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కార్యం. హదీస్ సున్నత్‌ను బలపర్చును. హదీస్ ఖుర్ఆన్ కంటే అగ్రస్థానము వహించునని భావించుట నవూజ్‌బిల్లాహ్ తప్పు. సున్నత్‌ను బలపర్చు సాక్షి హదీస్. ఖుర్ఆన్ కంటే అగ్రస్థానము వహించదు. వహించలేదు. నిమ్న స్థానము వహించు హదీస్ ఖుర్ఆన్ కంటే ఎప్పుడు గొప్పది కాదు. కార్యములన్నియు ఖుర్ఆన్ మరియు సున్నత్‌లను ఆధారము చేసుకొని చేసినవే. హదీస్ కేవలం బలపర్చు సాక్ష్యము మాత్రమే. ఖుర్ఆన్ మరియు సున్నత్ మార్గదర్శకము చూపుతున్న సమయంలో హదీస్‌కు ఇంకా రూపు రేఖలు ఏర్పడలేదు. అలాంటప్పుడు హదీస్ ఖుర్ఆన్ కంటే గొప్పదని భావించుట సమంజసమేనా?. కనుక హదీస్ కేవలం ఖుర్ఆన్‌ను, సున్నత్‌ను బలపర్చునని నిరూపణ అయినది. ఖుర్ఆన్ మానవజన్మ ఉద్దేశమును తెలుపును. సున్నత్ అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా కార్యములు చేసి సహాబాలకు చూపిన మార్గము, వంద, యాభై సంవత్సరముల తరువాత గ్రంథ రూపము దాల్చినది. అంతేగాని సున్నత్ కాదు. ప్రారంభము నుండే కొన్ని వేల మంది సజ్జన ముస్లింలు ఆచరించిన కార్యములను సున్నత్ అనబడును. ఖుర్ఆన్, సున్నత్‌ను వ్యతిరేకించని హదీస్‌ను ఎక్కువ భాగము అనుమానస్పదముగా నున్నను దానిని అనుసరించవలెను. హదీసుల యందు ఇస్లాం సమస్యల కోశాగారము గలదు.

కనుక హదీస్‌ను ఆదరించకపోవుట ఇస్లామ్ ఒక భాగమును విడుచునట్లే అగును. ఖుర్ఆన్, సున్నత్‌కు భిన్నముగా ఉన్న లేదా సహి బుఖారికి విరద్ధముగా ఉన్న హదీస్ స్వీకరించబడదు. అలా కానిచో ఖుర్ఆన్‌ను మరియు ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్న హదీసులన్నింటిని రద్దు చేయవలసి వచ్చును. ఖుర్ఆన్ మరియు సున్నత్‌ను వ్యతిరేకించు హదీసులను లేదా ఖుర్ఆన్‌ను బలపర్చు హదీసులకు విరుద్ధముగా నున్న హదీసులను నమ్ము ధైర్యము ఏ నిష్టాపరుడు చేయడని నా నమ్మకం. హదీసులను ఆదరించి వాటితో లాభము పొందుము. అవి హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో సంబంధముగలవి. ఖుర్ఆన్ సున్నత్ రద్దు చేయనంతవరకు మీరు కూడ హదీస్‌లను రద్దు చేయకుము. హదీసులను అనుసరించే మీ కార్యములు, కదలికలు అమలు జరుగుచున్నట్లుండవలెను. కాని మీరు చేయువాటని బలపర్చు హదీస్ ఏదేని మీ వద్ద ఉండవలెను.

ఖుర్ఆన్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధముగా న్ను ఏదేని హదీస్ ఉన్నచో మీ అశ్రద్ధ వలన మీరట్లు భావించిరేమో అన్వేషించుము. అప్పుడు కూడ ఆ విరుద్ధత దూరము కానిచో అది రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి కాదని దానిని విడిచిపెట్టుము.

ఒక బలహీన హదీస్ ఖుర్ఆన్ ప్రకారమున్నచో దానిని స్వీకరించుము. ఖుర్ఆన్ దానిని దృవీకరించుచున్నది. ఏదేని ఒక హదీస్ భవిష్యవాణితో కూడినది ఉన్నచో హదీసులను క్రోడీకరించువారు దానిని బలహీనమైనదిగా పరిగణించినను, ఆ భవిష్యవాణి మీ కాలమునందు గాని, మీ తరువాత కాలములోగాని పూర్తి అయినచో దానిని నిజమైనదిగానే గుర్తించుము. దీనిని బలహీనమైనదని ప్రకటించువారిని అపమార్గులని భావించుము. ఇట్టి హదీసులు అనేకములు. హదీసులు క్రోడికరించిన వారి దృష్టిలోబలహీనమైనవి, వివాధములైనవి అనేకములు. వాటిలో నుండి ఏదేని ఒక హదీస్ భవిష్యవాణిని కలిగి ఉండి దానిని పూర్తి చేసినను, ఆ హదీస్ బలహీనమైదని రద్దు చేయుట అధర్మము కాదా?. దాని సత్యమును స్వయముగా అల్లాహ్ ప్రకటించినప్పుడు , క్రోడికరించువారు దానిని బలహీనమైనదని తెలిపినంత మాత్రమున మీరు కూడ త్రోసి పుచ్చుదురా?. ఇట్టి హదీస్‌లు వెయ్యి ఉన్నచో వాటిని, క్రోడికరించిన వారు బలహీనములైనవని తెలిపినచో వాటి భవిష్యవాణులు సత్యములైనచో ఇస్లాం వెయ్యి సాక్షాలను మీరు వ్యర్థ పర్చినవారుకారా?. ఆలోచించుము. ఇట్లు చేసినచో మీరు ఇస్లాం శత్రువులు కారా? తెలుపుము. అల్లాహ్ ఇట్లు నుడివెను. " **ఫలా యుజ్ హిర్ అలా ఘైబిహీ అహదన్ ఇల్లా మనిర్తజా మిర్రసూలిన్**' ' కనుక వాస్తవ హదీసు నిజమైన ప్రవక్తకు తప్పమరేవరికి సంబంధించినచో ఆలోచించుము.? ఇట్టి సమయమును క్రోడికరించువారే ఏదేని వాస్తవ హదీస్‌ను బలహీన హదీసుగా భావించి పొరబడ్డారని చెప్పుట అధర్మమా? లేదా అసత్య హదీసును అల్లాహ్ సత్యమెనరించి పొరపాటు చేసినాడనుట ధర్మమా?.

ఒక బలహీన హదీస్, ఖుర్ఆన్ సున్నత్‌ను, ఖుర్ఆన్ ప్రకారము గల హదీసులను వ్యతిరేకించనిచో దానిని అనుసరించుము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 31-33)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2016)

## వివాహ సంబంధముల గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసులు, హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గౌ॥ ఖలీఫాల ఉపదేశములు

మనము వివాహము సందర్భమున ప్రాపంచికుల తళుకు బెళుకులను విడిచి చూచినచో ఇస్లాం ఈ బంధుత్వమునకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చినదని తెలియును. ఈ బంధుత్వమునకు కొన్ని విశిష్ట ఉద్ధేశములు గలవు. ఈ ఉద్ధేశములను పూర్తి చేయుటకు మనపై విధించబడిన విధులను మనసా వాచా నేరవేర్చుట తప్పనిసరి. ఇందుకు వివాహములోని ప్రతి సమస్యలో మనము ఇస్లాం నిజమైన బోధనను దృష్టిలో వుంచుకొనుట అనివార్యము. ప్రపంచ ఆచారములను చూడక మనము అల్లాహ్‌ను దృష్టిలో వుంచుకొని ప్రతి పని చేయవలెను. వివాహము ఒక ప్రాపంచిక ఆచారము మాత్రమే కాదు, అల్లాహ్ ఒక ఆదేశమని, దీనిని మనము పూర్తి చేయవలెనని అర్థము చేసుకొనుట అనివార్యము.

ఈ కాలములో అల్లాహ్ తఆలా అనుమతితో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించి, విశ్వాసుల జమాఅత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని వివాహము విషయములో జమాఅత్ సభ్యుల పిల్లల వివాహములు సులభంగా అగుటకు తగిన ఏర్పాట్లు చేసిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము గురించి ఒక కరపత్రములో ఇట్లు ప్రకటించిరి.

"అల్లాహ్ తఆలా దయ, కృప, అతని గొప్ప మహిమల వలన జమాఅత్ సంఖ్యలో చాలా అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడు వేల వరకు చేరినది. త్వరలోనే లక్షలకు చేరును. (ఇప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము కోట్ల వరకు చేరినది.) కనుక పరస్పర ఐక్యతను పెంచుటకు, బంధు మిత్రుల దుష్ప్రభావము నుండి వారిని రక్షించుటకు మన బాలికల, బాలుర వివాహము గురించి ఒక మంచి ఏర్పాటు చేయుట ఉత్తమమని తెలుస్తున్నది. వ్యతిరేక మౌల్వీలతో ప్రభావితమై అసూయ, శత్రుత్వము, లోభితనము, ద్వేషములో తీవ్ర స్థాయికి చేరిన వారు పశ్చాత్తాప పడి మన సంస్థలో చేరనంత వరకు వారితో మన జమాఅత్ క్రొత్త వివాహ సంబంధములు కుదుర్చుకొనుట అసంభవమని రుజువైనది. నగదులో, ధనములో, విద్యలో, ప్రాధాన్యతలో, వంశములో, పుణ్యములో, దైవభీతిలో ముందంజవేయు వారు ఈ జమాఅత్‌లో చాలా మంది వున్నారు. ఇస్లాంలోని ప్రతి జాతీయులు ఈ జమాఅత్‌లో వున్నారు. ఇటువంటి స్థితిలో మమ్మలను అవిశ్వాసులని ప్రకటించే లేదా మా పేరు దజ్జాల్ అని పెట్టుతారు. లేదా వారు స్వయముగా చేయకున్నా అటువంటి వారిని ప్రోత్సహిస్తున్న లేదా అనుసరిస్తున్న ప్రజలతో మన జమాఅత్ క్రొత్త బంధము ఏర్పరచుకోవలసిన అవసరమేమి లేదు.

ఇటువంటి వ్యక్తులను వీడని వారు మన జమాఅత్‌లో చేరుటకు యోగ్యులు కారని గుర్తుంచుకోవలెను. పవిత్రత, సత్యము కొరకు ఒక సోదరుడు సోదరున్ని వీడనంత వరకు, ఒక కుమారుడు తండ్రి నుండి దూరము కానంత వరకు మాలో పరిగణించబడలేడు.

కనుక విధేయుడు ఈ నియమములను పాటించుట అనివార్యమని జమాఅత్ మొత్తం శ్రద్ధతో వినవలెను. ఇందుకు నేను ఒక ఏర్పాటు చేసినాను. అనగా ఇక ముందు నా చేతిలో ప్రత్యేకంగా రహస్యముగా, గుప్తముగా ఒక పుస్తకము యుండును. ఇందులో జమాఅత్ అమ్మాయిల, అబ్బాయిల పేర్లు వ్రాసి యుండును. ఒక అమ్మాయి తల్లిదండ్రులు తమ బంధువులలో ఈ నియమములు గల అనగా మన జమాఅత్‌లో చేరి, సద్గుణములు, నమ్మకస్తుడైన అబ్బాయిని పొందనిచో, ఇలాగే ఇటువంటి అమ్మాయిని పొందనిచో మేము ఈ జమాఅత్‌లో సంబంధము వెతుకుటకు మాకు అనుమతించుట అనివార్యమగును. మేము తల్లిదండ్రుల నిజమైన సానుభూతి పరులు, సహాయకుల వలె అన్వేషింతుమని ప్రతి ఒక్కరు నమ్మకముంచుకోవలెను. సాధ్యమైనంత వరకు అసవరమున్న వారి స్వజాతీయులలో నుండే అమ్మాయి, అబ్బాయిని వెతుకుతాము. ఇలా కానిచో సాధారణముగా పరస్పరం బంధుత్వములు నెరిపేవారి జాతిలో చేయుదుము. అన్నిటి కంటే ముఖ్యముగా అబ్బాయి, అమ్మాయి ప్రవర్తనలు మంచిగా యుండి గుణవంతులై యుండాలని కృషి చేయబడును. ఈ పుస్తకము గుప్తముగా వుంచబడును. సమయానుకూలంగా ఎదురయ్యే స్థితిగతులు తెలుపబడును. ఏ అబ్బాయి లేదా అమ్మాయి ప్రతిభ, సద్గుణము నిరూపితము కానంత వరకు వారి గురించి ఎటువంటి అభిప్రాయము బహిర్గతము కానివ్వము. కనుక ఒక పుస్తకములో పొందుపరచుటకు మన వినమ్రులు తప్పక తమ పిల్లల పేర్లను వయసు, జాతితో సహా మాకు పంపవలెను". (మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3 పుట 50,51)

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ప్రకటన ప్రకారము అల్లాహ్ తఆలా శుభముతో వివాహ సంబంధముల విభాగము కేంద్రములో ఏర్పడడంతో పాటు ప్రపంచమంతటా కూడ ఏర్పడినది. కొందరు వ్యక్తిగతంగా కూడ ఆసక్తి చూపుతారు. జమాఅత్ ద్వారా వారికి కూడ ఈ పని అప్పగించబడినది. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ వివాహ సంబంధముల విభాగము ద్వార కూడ సంబంధములు ఏర్పడుచున్నవి.

నా ప్రియమైన సోదరీమణులు, బాలికలారా! వివాహము గురించి ఇస్లాం సూచించిన నియమములు, అందించిన అందమైన, సంపూర్ణ బోధనలు ఏ మతములో ఇంతటి అందమైన, సంపూర్ణ బోధనలు మనకు లభించవు. వివాహ సంబంధముల గురించి ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములు గలవు. ఆ ఆదేశమును ముస్లిం సమాజము పూర్తిగా హృదయపూర్వకముగా పాటించినచో ఇస్లామీయ సమాజము స్వర్గమునకు దర్పణమగును.

వివాహము గురించి భవిష్యత్తులో ఏర్పడే కష్టముల నివారణ కొరకు అల్లాహ్ తఆలా తగిన బోధనలను ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ప్రసాదించెను. అల్ బఖరహ్ అధ్యాయములోని 222వ సూక్తిని నేను పఠించినాను. వివాహ సంబంధముల గురించి ఎదురయ్యే కష్టములకు పరిష్కారము చూపుచు విశ్వాసులను అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. అన్యారాధకులైన స్త్రీలు, అన్యారాధకులైన పురుషులను వివాహమాడక విశ్వాస స్త్రీలు, పురుషులను వివాహమాడుము. ఇందుకు విశ్వాస స్త్రీ, పురుష బానిసలను వివాహమాడవలసి వచ్చినను ఫరవాలేదు. అన్నూర్ అధ్యాయములోని 33వ సూక్తిలో కూడ అల్లాహ్ తఆలా ముస్లిమేతరుల దురాచారములను ఖండించుచు ఇట్లు నుడివెను. వితంతువులైన స్త్రీలకు వివాహములు చేయించుము. సమాజము పవిత్రత వైపు తీసుకెళ్లుటకు ఇది ప్రయోజనకరమగును.

అసలు ఉద్ధేశము ధర్మబద్ధత అని అల్లాహ్ తఆలా ఆదేశించెను. ఒక బానిస విశ్వాసి లేదా విశ్వాసురాలితో వివాహము చేసుకొన్నచో లభించినను లేదా విశ్వాసురాలైన వితంతువును వివాహమాడినను అది లభించవచ్చును. అందుకే ప్రపంచ నాయకులు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు నుడివిరి.

ఒక స్త్రీతో వివాహము చేసుకొనుటకు నాలుగు కారణములు కావచ్చును. (9వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరులు హజ్రత్ ఖల్లాద్ బిన్ రాఫి జర్ఖీ అన్సారి వుండిరి. వీరు అన్సారు వర్గీయులకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొన్న అదృష్టవంతులలో వీరు కూడ వుండిరి. వారికి అల్లాహ్ తఆలా అధిక సంతానము నొసంగెను.

అబూ నయీమ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ హార్స్ బిన్ సురాఖ తమ తల్లితో చాలా ఉత్తమముగా వ్యవహరించేవారు. నేను స్వర్గములో ప్రవేశించగా అక్కడ హార్సను చూచితినని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. హబ్బాన్ బిన్ అర్ఖ వీరిని బదర్ రోజున హతమార్చెను. వారు నీటి తొట్టె నుండి నీరు త్రాగుచుండగా అతడు వీరిపై బాణముతో దాడి చేసెను. ఆ బాణము వీరి మెడకు తగిలినందున వారక్కడిక్కడే అమరులైరి.

బదర్ యుద్ధములో అల్లాహ్ తాలా అవిశ్వాసుల నాయకులను హతమార్చి అవిశ్వాసులను అవమాన పర్చినాడు. అంతేగాకుండా బదర్ యుద్ధములో పాల్గొన్న ముసల్మానులకు గౌరవాన్ని ప్రసాదించినాడు. అల్లాహ్ తాలా బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల సాహసకృత్యాలను చూసి ఇకపై మీరు ఏమి చేసినను మీకు స్వర్గము లభించునని ప్రకటించెను. మీరు కొరుకున్నట్లు నడుచుకొనుము. మీకు కొరకు స్వర్గము లిఖించబడినదని అల్లాహ్ తాలా బదరీ అనుచరులను గూర్చి ప్రకటించెను. మీరు కొనుకున్నట్లు నడుచుకొనుము అనగా మీరు ఏ పని చేసినా కూడ అని దాని అర్థం కాదు. పాపములు చేసినను స్వర్గము లభిస్తుందని అంతకన్న కాదు. దాని అర్థం కేవలం ఇకపై వారి నడవడిక అల్లాహ్ తాలా ఆదేశాలకు వ్యతిరేకముగా ఉండదని భావము. ఇక ముందు అల్లాహ్ తాలాయే స్వయముగా వారికి మార్గదర్శనం చేయును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్‌ను బనూ సులైమ్ మరియు ముజైనా తెగల నుండి దానములు వసూలు చేయుటకు పంపించేవారు. హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ వారి వద్ద 10 రోజులు బస చేసెను. అక్కడి నుండి తిరిగి వచ్చునప్పుడు బనూ ముస్తలిఖ్ వద్ద కూడ దానములు వసూలు చేయుటకు వెళ్ళిరి. అక్కడ కూడ వారు పది రోజులు బస చేసిరి. ఆ తరువాత వారు మదీనాకు తిరిగి వచ్చిరి. అదే విధముగా మరొక కథనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాద్ (రజి)ను యమన్ నుండి వచ్చిన సంపదను పంచిపెట్టుటకు నిశ్చయించిరి. తబూక్ యుద్ధములో వీరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమకు కాపాలదారుడిగా నియమించిరి.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఒక అంధాకార రాత్రి వేళలో నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి వెళ్ళుచుండిరి. వారిలో ఒకరు హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్, నా దృష్టిలో మరొకరు హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్, వారి వద్ద రెండు లాంతరుల వంటివి గలవు. వాటి ద్వారా వారు కాంతిని పొందుచుండిరి. వారివురు వేరు వేరు మార్గాలను అనుసరించినప్పుడు ఆ రెండు దీపాలు ఒక్కొక్కరి చేతిలో కనిపించసాగెను. చివరికి అలా వారు తమ కుటుంబీకుల వద్దకు చేరుకొనిరి.

ఆ అనుచరులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న ప్రేమ కూడ చాలా ఆశ్చర్యకరమైనది. ఇలాంటి సంఘటనయే హజ్రత్ ఉకాషా విషయంలో ఎదురైనది. అది కూడ చాలా సంవత్సరాల తరువాత. కాని ఇది ప్రారంభకాలపు సంఘటన. వీరు ఎల్లప్పుడు ఎప్పుడు అవకాశం దొరుకుతుంది, ఏ విధముగా తమ అభిమానాన్ని హుజూర్ (స) పట్ల వ్యక్తపర్చాలని ఎదురు చూస్తుండేవారు. అంతేగాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి శుభములను కూడ పొందాలని చూసేవారు. ఈ ప్రకాశించు తారల స్థాయి అంతస్థులను అల్లాహ్ పెంచుగాక! అరబి ప్రవక్త ప్రేమాభిమానమును అర్థము చేసుకొను భాగ్యము మనకు కూడ కలిగించుగాక!

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 జులై 2018 ( 20 వఫా 1397 హి.పు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరులు హజ్రత్ ఖల్లాద్ బిన్ రాఫి జర్ఖీ అన్సారి వుండిరి. వీరు అన్సారు వర్గీయులకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొన్న అదృష్టవంతులలో వీరు కూడ వుండిరి. వారికి అల్లాహ్ తఆలా అధిక సంతానము నొసంగెను.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 447, ఖల్లాద్ బిన్ రాఫియా (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహరూత్ 1990).

ఒక కథనములో ఇట్లు గలదు. మఆజ్ బిన్ రఫా తమ తండ్రితో ఇట్లు ఉల్లేఖించిరి. నేను నా సోదరుడు హజ్రత్ ఖల్లాద్ బిన్ రాఫి వెంట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఒక అతి బలహీనమైన ఒంటెపై స్వారి అయి బదర్ వైపు బయలు దేరితిమి. మేము రౌహా ప్రాంతమునకు వెనుక నున్న బరీద్ ప్రాంతమునకు చేరుకొన్నప్పుడు మా ఒంటె కూర్చొనెను. అందుకు నేను ఓ అల్లాహ్! దీనిపై మమ్ములను మదీనా తిరిగి పంపినచో మేము దీనిని త్యాగము చేయుదుమని దుఆ చేసితిని. ఇంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చిరి. మీరిద్దరికి ఏమైనదని వారు సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను అడిగిరి. విషయమంతా మేము వారికి తెలిపితిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్ద నిలబడిరి. వారు ప్రక్షాళనము (వజూ) చేసి మిగిలిన నీటిలో తమ ఉమ్ము వేసిరి. వారి ఆదేశముతో మేము ఒంటె నోటిని తెరిచితిమి. వారు ఆ నీటిని ఒంటె నోటిలో కొంచెం పోసిరి. అనంతరం కొంచెం దాని తలపై, దాని మెడపై దాని భుజంపై దాని కోహాన్‌పై దాని వీపు పై దాని తోకపై పోసిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రార్థన చేసిరి. ఓ అల్లాహ్! రాఫిని, ఖల్లాద్‌ను దీనిపై స్వారి చేయించి తీసుకెళ్ళు. తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లిపోయిరి. మేము కూడ వెళ్లుటకు నిలబడి బయలు దేరితిమి. మున్సఫ్ ప్రాంతములో మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకుంటిమి. ఆ బృందములో మా ఒంటె అందరి కంటే ముందు వరసలో ఉండెను. మమ్ములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూసి చిరునవ్వు నవ్విరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థనతో దాని బలహీనత పూర్తిగా దూరమయ్యెను. ఇలా నడుచుచు మేము బదర్ ప్రాంతమునకు చేరుకొంటిమి. బదర్ నుండి తిరిగి వచ్చేటప్పుడు ముసల్లా ప్రాంతమునకు మేము చేరుకొనగా ఆ ఒంటె మరల కూర్చొనెను. అప్పుడు నా సోదరుడు దానిని వధించి దాని మాంసమును పంచి పెట్టెను.

(కితాబుల్ ముఘాజి లిల్ వాఖిది, బాబ్ బదరుల్ కితాల్ సంపుటి 1, పుట 25, ఆలిముల్ కుతుబ్ 1984).(అసదుల్ ఘాబా,సంపుటి 2, పుట 181, ఖల్లాద్ బిన్ రాఫిఆ (రజి) దారుల్ కుతుబ్ ఇల్మియ బెహరూత్ 1990). వారు ఆ యుద్ధములో పాల్గొని తిరిగి వచ్చినచో వారు దానిని

వధించి దాని మాంసమును పంచిపెట్టుదమని ప్రతిజ్ఞ చేసిరి. కావున వారు తమ ప్రతిజ్ఞను నెరవేర్చి చూపిరి.

హజ్రత్ హార్స బిన్ సురాఖ అని మరో అనుచరుని ప్రస్తావన గలదు. వారు హిజ్రి 2వ సం॥ బదర్ యుద్ధములో మృతి చెందిరి. వారి తల్లి రుబీఅ బిన్తె నజర్ హజ్రత్ అనస్ బిన్ మాలిక్‌కు మేనత్త. (అల్ అసాబ ఫి త్తమీజ్ అస్‌హాబ సంపుటి 1, పుట 704, హారిస బిన్ సురఖా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్‌రూత్ 1995) ప్రస్థానము కంటె ముందు తల్లితో కలిసి వీరు ఇస్లాంలో చేరిరి. అప్పటికే వారి తండ్రి మృతి చెంది వుండిరి.(సీరతు స్సహాబ సంపుటి 3, పుట 299, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హజ్రత్ సాయిబ్ బిన్ మజ్‌వూన్‌నకు సోదరులుగా చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 307, సాయిబ్ బిన్ ఉస్మాన్ (రజి) ప్రచురణ దారుల్‌కుతుబ్ ఇల్మియ బెహ్‌రూత్ 1990) సోదరత్వంను ఏర్పాటు చేసినారు. అన్నదమ్ములుగా మార్చినారు.

అబూ నయీమ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ హార్స బిన్ సురాఖ తమ తల్లితో చాలా ఉత్తమముగా వ్యవహరించేవారు. నేను స్వర్గములో ప్రవేశించగా అక్కడ హార్సను చూచితినని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. హబ్బాన్ బిన్ అర్ఖ వీరిని బదర్ రోజున హతమార్చెను. వారు నీటి తొట్టె నుండి నీరు త్రాగుచుండగా అతడు వీరిపై బాణముతో దాడి చేసెను. ఆ బాణము వీరి మెడకు తగిలినందున వారక్కడిక్కడే అమరులైరి.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలి నడకన వెళ్ళుచుండగా ఒక అన్సారి యువకుడు వారికి (స) ఎదురు వచ్చెను. అతనిని చూసి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ఓ హార్సా! నీవు ఉదయం ఎలా లేచితివని అడగగా, వారు అల్లాహ్‌పై యదార్థ నమ్మకముతో నేను ఉదయం లేచితినని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) ఏమి అంటున్నావో గమనించుము. ఎందుకనగా ప్రతి దానికి ఒక యదార్థముండునని వారికి గుర్తుకు చేసిరి. అందుకు ఆ యువకుడుఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా హృదయము ప్రపంచము పట్ల అనాసక్తికి గురిఅయినది. నేను రాత్రంతగా జాగారము చేస్తాను. పగలంతా దాహముతో వుంటాను. అనగా ప్రార్థన చేస్తాను, ఉపవాసముంటాను. నేను నా పోషకుడైన అల్లాహ్ తఆలా సింహాసనాన్ని నా బాహ్య కనులతో చూస్తున్నాను. మేము పరస్పరం కలుస్తున్నట్లు స్వర్గవాసులను చూస్తున్నాను. అదే విధముగా నేను నరకవాసులు అందులో అల్లరి చేస్తున్నట్లు కూడ చూస్తున్నానని మరల సమాధానమిచ్చెను. నీవిలాగే వుండుమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. నీలాంటి వ్యక్తుల హృదయములలో అల్లాహ్ తఆలా విశ్వాస కాంతిని వెలిగించెను. ఓ దైవ ప్రవక్త నేను అమరుడను కావాలని నా కొరకు ప్రార్థన చేయగలరని అతడనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ప్రార్థన చేసిరి. బదర్ యుద్ధమునకై గుర్రపు స్వారి చేయువారిని పిలువగా అందరి కంటే ముందుగా వీరు సిద్ధమై యుద్ధానికి బయలు దేరినారు. అందరి కన్న ముందు స్వారి చేయువారిలో కూడ వీరే ముందుగా అమరులైనారు. అదే విధముగా అన్సారులలో వీరే మొదటి అమరులని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. హజ్రత్ హార్స అమరత్వ వార్త వారి తల్లికి అందినప్పుడు వారి తల్లి హజ్రత్ రబీఅ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఓ రసూలుల్లాహ్! హార్స నాకెంత ఇష్టముండెనో మీకు తెలుసు. చాలా సేవ చేసేవాడు. అతడు స్వర్గవాసులలో అయినచో నేను సహనము పాటింతును. అలా కానిచో నేనేమి చేస్తానో అల్లాహ్‌కే బాగుగా తెలియునని విన్నవించుకొనగా, రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హార్స తల్లి! స్వర్గము ఒక్కటి కాదు అనేక స్వర్గములున్నవి. హార్స గొప్ప స్వర్గమైన ఫిర్దౌస్ వాసులలో ఒకడు. అప్పుడు హార్స తల్లి అటులైనచో నేను సహనంను పాటించెదనని తెలుపుచూ వెళ్ళిపోయిరి. మరొక కథనములో ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హార్స స్వర్గమైన ఫిర్దౌస్ వాసులలో ఒకడని తెలుపగా, అనంతరం వారి తల్లి నవ్వుచు, ఓహో హార్స అంటూ తిరిగి వెళ్లిపోయిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 650-651, హార్స బిన్ సురాఖా (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్‌రూత్)

బదర్ యుద్ధములో అల్లాహ్ తాలా అవిశ్వాసుల నాయకులను హతమార్చి అవిశ్వాసులను అవమాన పర్చినాడు. అంతేగాకుండా బదర్ యుద్ధములో పాల్గొన్న ముసల్మానులకు గౌరవాన్ని ప్రసాదించినాడు. అల్లాహ్ తాలా బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల సాహసకృత్యాలను చూసి ఇకపై మీరు ఏమి చేసినను మీకు స్వర్గము లభించునని ప్రకటించెను. మీరు కొరుకున్నట్లు నడుచుకొనుము. మీకు కొరకు స్వర్గము లిఖించబడినదని అల్లాహ్ తాలా బదరీ అనుచరులను గూర్చి ప్రకటించెను. మీరు కొనుకున్నట్లు నడుచుకొనుము అనగా మీరు ఏ పని చేసినా కూడ అని దాని అర్థం కాదు. పాపములు చేసినను స్వర్గము లభిస్తుందని అంతకన్న కాదు. దాని అర్థం కేవలం ఇకపై వారి నడవడిక అల్లాహ్ తాలా ఆదేశాలకు వ్యతిరేకముగా ఉండదని భావము. ఇక ముందు అల్లాహ్ తాలాయే స్వయముగా వారికి మార్గదర్శనం చేయును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస బిన్ సురాఖా (రజి)ను గూర్చి వీరు బదర్ యుద్ధములో అమరులైనందున వీరు ఫిర్దౌస్ అనే స్వర్గపు వాసులలోని వారని తెల్పిరి.

(షరఅ జర్కాని సంపుటి 2, పుట 257, బాబ్ ఘజ్వాయే బదర్ అల్ కుబ్రా, దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్‌రూత్ 1996)

మరో అనుచరుడు హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్, హిజ్రి 11వ సం॥లో జరిగిన యమామ యుద్ధములో వీరు మృతి చెందిరి. హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ ఉర్ఫ్ అబూబషర్, అబూ రబీగా కూడ గలదు. వారు బనూ అబ్దుల్ అష్‌హల్ తెగకు చెందినవారు. వారికి ఏకైక కుమార్తె వుండెను. కాని ఆమె కూడ మృతి చెందెను. వారు మదీనాలో హజ్రత్ ముస్‌అబ్ బిన్ ఉమైర్ హస్తమున హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ ఉసైద్ బిన్ హుజైర్ కంటే ముందే ఇస్లాంను స్వీకరించిరి. వారిని హజ్రత్ హుజైఫ బిన్ ఉఖ్బాకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరునిగా చేసిరి. హజ్రత్ ఇబాద్ బిన్ బషర్ బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధాలన్నిటిలో ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. కాబ్ బిన్ అష్రఫ్‌ను హతమార్చుటకు పంపిన అనుచరులలో కూడ వీరు వుండిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 336, అబ్బాద్ బిన్ బషర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్‌రూత్ 1990).

కాఅబ్ బిన్ అష్రఫ్‌ను హతమార్చు ఘటనను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ వివిధ చరిత్ర పుస్తకాలను ఆధారము చేసుకొని సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసిరి. ఆ ఘటనను ఈ విధముగా పేర్కొనడం జరిగింది. “ఏ విధముగానైతే బదర్ యుద్ధము మదీనాలో ఉన్నటు వంటి యూదులలో గల శత్రుత్వమును బహిర్గత పర్చినట్లుగా” ( బదర్ యుద్ధము జరుగుచుండగా మదీనాకు చెందిన యూదులు ఈ రోజు మక్కా వాసులు ఈ ముసల్మానులను తుద ముట్టించెదరని తలచిరి. కాని యుద్ధములో ముసల్మానులకు విజయము వరించినది. ముసల్మానులు విజయమును సాధించిరి. ఫలితముగా యూదుల శత్రుత్వము కూడ బయటపడింది.) మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసినారు. “మదీనా నుండి బనూ ఖన్‌ఖాను బహిష్కరించిన తరువాత కూడ ఇతర యూదుల తెగలలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. వారు వారి అల్లరులలో, విద్వేశాలలో హద్దులు మీరుతూ పోయారు. ఈ క్రమంలోనే కాఅబ్ బిన్ అష్రఫ్‌ను హతమార్చవలసి వచ్చినది. వాస్తవానికి కాఅబ్ యూద ధర్మమును అనుసరిస్తున్నప్పటికి యూద వంశీయులలోని వాడు కాదు. అతడు అరబ్‌కు చెందినవాడు. అతని తండ్రి అష్రఫ్ బనూ నబ్‌హాన్ తెగకు చెందిన తెలివైన, ఉరుకులు పరుగులు తీసే వ్యక్తి. ఇతడు మదీనాకు వచ్చి బనూ నజీర్ తెగతో సంప్రదింపులు ఏర్పర్చుకున్నాడు. వారికి నమ్మకస్తుడిగా ఉండిపోయాడు. ఈ క్రమంలోనే అతడు ఎంత పేరు

ప్రఖ్యాతలను సాధించాడనగా బయూ నజీర్ తెగకు చెందిన ప్రధాన నాయకుడు అబూరాఫిఅ బిన్ అబుల్ హుఖీఖ్ స్వయముగా తన కుమార్తెను అతనికిచ్చి వివాహం జరిపించెను. ఆ మహిళ ద్వారానే అతనికి కాఅబ్ జన్మించాడు. అతడు పెద్దవాడైన తరువాత అతని తండ్రి కన్న ఎక్కువ పేరు ప్రఖ్యాతలను సాధించుకున్నాడు. చివరికి అతని స్థాయి ఎంతవరకు చేరుకున్నదనగా అరబ్ దేశంలో ఉన్నటువంటి యూదుల తెగలన్ని అతడినే తమ నాయకుడిగా స్వీకరించడం జరిగింది. కాఅబ్ ఒక దిట్టమైన శరీరాకృతిని కలిగి ఉండడమే గాకుండా వాకుచాతుర్యం కలిగిన కవిగా, సంపన్నుడుగా గుర్తింపుగలవాడు. అతడు ఎల్లప్పుడు తన జాతికి చెందిన విద్యావేత్తలకు, ప్రభావశీలురలకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించి తమ చేతి క్రింద అణిచి పెట్టుకునేవాడు. కాని గుణగణాల రీత్య అత్యంత దుష్టుడుగా అతనిని చెప్పుకోవచ్చును. వెన్నుపోటు పొడవడం, విభేదాలు సృష్టించుటలో చాలా నేర్పరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసి వచ్చిన తరువాత మదీనాలో గల యూదులతో స్నేహ బంధం, శాంతి సామరస్యలతో వ్యవహరిస్తూ పరస్పర సహకారంతో ఎదురుకొనుటకు ఒక అభిప్రాయాన్ని కుదుర్చుకొని వ్రాసుకున్న ఒప్పందం సమయంలో కాఅబ్ బిన్ అష్రఫ్ ఇతర యూదుల నాయకులతో కలసి పాల్గొనెను. బహిరంగముగా అతడు ఈ ఒప్పందంను అంగీకరించినప్పటికి అతని మనస్సులో మాత్రం ఆగ్రహం, ఆవేశం పెల్లుబీకుతూనే ఉంది. తెర వెనుక రాజకీయాలను నడుపుతూ, దొంగచాటున ఇస్లాంకు, ఇస్లాం ధర్మ స్థాపకులకు నష్టము కల్గించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించేవాడు. చరిత్రలో వ్రాసిన ప్రకారం కాఅబ్ ప్రతి సంవత్సరం యూద పండితులకు, ధర్మవేత్తలకు పెద్ద మొత్తంలో కానుకలను సమర్పించేవాడు. ఆ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనా చేరుకున్న తరువాత సంవత్సరము వీరందరు అతని వద్దకు తమ తమ కానుకలను పొందుటకు వెళ్ళిరి. ఆ సమయములో వారి వద్ద కాఅబ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి చర్చించెను. ఆపై ధార్మిక గ్రంథాల రీత్య వారి (స) ను గూర్చిన అభిప్రాయమును తెలుపమని కోరెను. అందుకు వారందరు మన గ్రంథాలలో పేర్కొనట్లుగా రావలసిన అవతారుడు బహుశా వీరే కావచ్చునని అభిప్రాయపడిరి. ఈ సంభాషణలను వినగానే కాఅబ్ రెచ్చిపోయేను. వారందరిని దూషించి పంపిచెను. వారికి ఇవ్వవలసిన కానుకలను ఇవ్వకుండానే వారందరిని దూషించి ఒట్టి చేతులతో పంపివేసెను. యూద పండితులకు కానుకలుగా అందకపోవడంతో వారు ఆందోళనకు గురై కొన్ని రోజులకు మరల కాఅబ్ వద్దకు వచ్చి, సంకేతములను అర్థం చేసుకొనుటలో మాతో తప్పిదము జరిగింది. అందుకని మేము మరల పరిశీలించి చూశాము అప్పుడు మనతో వాగ్ధానం చేయబడిన ప్రవక్త ఈ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాదని తేలిపోయిందని వివరణ ఇచ్చిరి. ఆ వివరణతో కాఅబ్ ఆశయం నెరవేరినది. కావున ఆనందంతో అతడు సంవత్సరమునకు సరిపడు కానుకలను వారికి అందించెను. మరల హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసిరి: మొత్తానికి ఇది ధార్మిక వ్యతిరేకత. తప్పని పరిస్థితిలో, తాను ఏమి చేయలేని పరిస్థితులలో దీనిని ఎంచుకున్నాడు. ఇది తప్పుకాదు. కాఅబ్‌ను దోషిగా గుర్తించడానికి ఈ కారణం సరిపోదు. ఈ పరిణామం తరువాత కాఅబ్ వ్యతిరేకత చాలా భయంకరమైన మార్గమును ఎంచుకున్నది. అలా చివరికి బదర్ యుద్ధము తరువాత అతడు చాలా దుర్మార్గమైన మార్గమును ఎంచుకున్నాడు. అది విద్వేషాలను రేకెత్తించడమే గాకుండా చాలా భయంకరమైన అల్లరులకు దారి తీయునట్లుగా ఉండెను. దాని ఫలితముగా ముసల్మానులు చాలా భయంకరమైన పరిస్థితిని ఎదుర్కొవలసి వచ్చింది. బదర్ యుద్ధానికి ముందు కాఅబ్ ఆలోచన విధానము ఏవిధముగా ఉండేదనగా, ముసల్మానులు కేవలం కొంత సమయం వరకు విశ్వాస నినాధాలు చేస్తారు, ఆ తరువాత క్రమక్రముగా ఎక్కడివారు అక్కడికే చేరుతారని భావించెను. కాని బదర్ యుద్ధములో ముసల్మానులకు ఊహించని విధముగా విజయము లభించడం, ఖురైష్ నాయకులలో అధికులు మరణించడంను చూసి ఈ నూతన ధర్మము అంత త్వరగా నాశనం కాదని భావించి అతడు బదర్ యుద్ధం తరువాత ఇస్లాంను అంతమొందించి, దాని నామరూపాలు లేకుండా చేయాలని తన శాయశక్తులన్నింటిని కూడగట్టుకొని ఇందుకై అన్ని విధాలుగా ప్రయత్నించ సాగెను. అతని మనస్సులో గల శత్రుత్వం, విద్వేషం మొదటి సారిగా ఎప్పుడు బయటపడినదగా, బదర్ యుద్ధంలో విజం సాధించిన వార్తను మదీనా వాసులకు తెలియజేచున్నప్పుడు ఆ వార్తను ఆలకించి కాఅబ్ అందరి సమక్షంలో ఎలుగెత్తి ఈ విధముగా ప్రకటించెను. ఈ వార్త అబద్ధమైనది. ఎందుకనగా ఖురైష్‌ల గొప్ప గొప్ప నాయకుల నాయకత్వం ఉన్న సైన్యం ఉన్నాకూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారిపై ఎలా విజయము చేకూరుతుంది. మక్కాలో పేరుగాంచిన నాయకులందరిని మట్టిలో కలపడం సాధ్యమేనా. ఒకవేళ ఇదే నిజమైనచో ఇలా జీవించడం కంటే మరణించడమే మేలు. కాఅబ్ ఇలా ప్రకటించెను. కాని ఈ వార్త నిజనిర్ధారణ అయినా తరువాత తన ఊహలకందని స్థాయిలో వాస్తవానికి బదర్ యుద్ధ విజయము ఇస్లాం పటిష్టతకు నాంది పలకడంతో కాఅబ్ తన విద్వేషంలో ఇంకా రెచ్చిపోయాడు. వెంటనే అతడు ప్రయాణానికి తగిన ఏర్పాట్లు చేసుకొని మక్కా మార్గమున బయలు దేరెను. అక్కడికి చేరుకొని తన వాకు చాతుర్యంతో, తన కవితలతో మక్కావాసులలో నిద్రపోతున్న ఆవేశాన్ని, ప్రతికార జ్వాలను పురిగొలిపెను. రక్తానికి బదులుగా ముసల్మానుల రక్తాన్ని చిందించాలనే ప్రతికార దాహాన్ని ఆరిపోనివ్వలేదు. వారి హృదయాలను ఉద్రేకపరుస్తూ, వారిలో శత్రుత్వమును నింపెను. అతని వాకు చాతుర్యంతో, అతని వాగ్ధాటితో వారిలో ఒక ఉపద్రవం లాంటి ప్రతికార ఉప్పెనను మెరుపువలే మెరిపించి అంతటితో ఆగకుండా, ఆ తరువాత వారిని ఖాన కాబా ప్రాంగణంలోకి తీసుకెళ్లి కాబా దుప్పటిని పట్టించి ఎప్పటి వరకైతే ఇస్లాం స్థాపకుడిని తుద ముట్టించి ఇస్లాంను ఈ భూమండలంపైనే నామరూపాలు లేకుండా చేసేంత వరకు మేము విశ్రాంతి తీసుకోమని ప్రతిజ్ఞ చేయించెను. మక్కాలో ఈ అగ్గిని రాజేసి ఆ దుర్మార్గుడులితర అరబ్ తెగల వైపు తన దృష్టిని సారించెను. ఒక్కొక్క తెగల చుట్టు తిరిగి వారిలో ప్రతికార జ్వాలను రేకెత్తించెను. ఆ తరువాత మదీనా చేరుకొని ముసల్మాను మహిళలను నిందించడం ప్రారంభించెను. అనగా తన కవితలలో, పద్యాలలో చాలా దుర్మార్గముగా, నీచముగా వర్ణిస్తూ ముసల్మాను మహిళలను నిందించడం ప్రారంభించెను. ఈ క్రమములో కూడ ఎంతగా దిగజారుడు తనాన్ని అవలంభించుకున్నాడనగా చివరికి ప్రవక్త (స) గారి పుణ్యులైన శ్రీమతులను కూడ అవమానించడం వదలి పెట్టకుండా తన కవితలను, పద్యాలను పాడేవాడు. ఆ ప్రాంతములో ఆ పద్యాలను వ్యతిరేకులందరు పాడుకొనునట్లుగా చేసెను. చివరికి అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ హతమార్చుటకు పన్నాగం రచించెను. విందు పేరుతో అతడు హుజూర్ (స)ను తన ఇంటికి ఆహ్వానించి, కొంత మంది యూదయువకుల ద్వారా దాడి చేయించి హతమర్చాలని ప్రణాళిక రచించెను. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ పన్నాగం ముందుగానే తెలియడం వలన అతని ప్రయత్నం ఫలించలేదు. ఈ విధముగా అతడు ఎంత నీచానికి దిగబడినాడనగా, ఒకవైపు ఒప్పంద తిరస్కరణ, మరోవైపు ద్రోహం, యుద్ధవాతవరణాన్ని నెలకొల్పడం, అల్లరులను సృష్టించడం, దుర్భాషలాడడం, హత్య చేయుటకు ప్రణాళిక రచించడం వంటి కార్యక్రమాల వలన మరియు వాటి నిజనిర్ధారణ వలన అంతర్జాతీయ శిక్షాస్మృతి ప్రకారం అతడు శిక్షించబడుటకు అర్హుడైనాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రకమైన ఒప్పందమును వారు మదీనా వచ్చిన పిమ్మట మదీనా వాస్తవ్యులతో కుదుర్చుకొనిరి. లౌకికి సామ్రాజ్యమైన మదీనాకు వీరే పరిపాలన అధ్యక్షులు. కావున హుజూర్ (స) కాఅబ్ బిన్ అష్రఫ్ తన చేష్టల వలన మరణశిక్షకు అర్హుడని తీర్పునిచ్చిరి. తమ అనుచరులలో కొందరిని కాఅబ్‌ను హతమార్చమని ఆదేశించిరి. కాని అతడు చేపట్టిన అల్లరుల కారణంగా, విద్వేషాల కారణముగా ఒకవేళ

అతడిని ప్రకటణ పూర్వకముగా బహిరంగముగా హతమార్చినచో మదీనాలో పరస్పర యుద్ధ వాతవరణం నెలకొనేది. ఫలితముగా ఎంతకాలం ఆ రక్తపాతం కొనసాగేదో ఎవరు ఊహించరానిది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎట్టి పరిస్థితులలో మదీనా వారితో యుద్ధం జరుగకూడదని ప్రయత్నించుచుండిరి. అందుకే వారు (స) తమ అనుచరులతో కాఅబ్‌ను బహిరంగంగా అందరి ముందట హతమార్చకూడదు. కొందరు వ్యక్తులు రహస్యముగా సముచిత సమయము చూసుకొని హతమార్చగలరని హితబోధ చేసిరి. ఓస్ వర్గమునకు చెందిన ఒక విశ్వసనీయులు ముహమ్మద్ బిన్ ముసల్లమకు ఈ బాధ్యతను అప్పగించిరి. ఇందుకై ఏ ప్రణాళిక రచించినా ఓస్ వర్గ నాయకులైన సాద్ బిన్ ముఆజ్ సలహా, సూచనలతో రచించగలరని చెప్పిరి. ఓ అల్లాహ్ ప్రవక్త! రహస్యముగా హతమార్చుటకు ఏదో ఒక సాకు వెతకవలసి ఉండును కదా అని విన్నవించుకొనిరి. అనగా ఏదో ఒక కారణంతో అతనిని అతని ఇంటి నుండి బయటకు తీసుక రావలెయును మరియు ఎవరికి తెలియని సురక్షిత ప్రాంతములో హతమార్చగలగాలి కదా అని ముసల్లమ అనెను. వారందుకు మౌన శిక్షపు పద్ధతిని వీడినచో ఎదురయ్యే తీవ్ర పరిణామాలను దృష్టియందుంచుకొని వారికి అనుమతి నిచ్చిరి. కనుక సాద్ బిన్ మఆజ్ అభిప్రాయముతో ముహమ్మద్ బిన్ ముసల్లమ అబూనాయిలతో పాటు మరో ఇద్దరు ముగ్గురు అనుచరులను తమ వెంట తీసుకొని కాఅబ్ ఇంటికి చేరుకొనిరి. కాఅబ్‌ను లోపలి నుండి పిలిచి ఇట్లనిరి. మా నాయకుడు అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ము దానములు అడుగుతాడు. కాని మేము బీదలము. దయచేసి నీవు మాకేమైనా రుణము ఇవ్వగలవా? ఈ విషయము విని కాఅబ్ సంతోషముతో గంతులేసి దేవుని ప్రమాణము! మీరు విసిగి వేసారి ఆ వ్యక్తిని వీడే రోజు దూరము లేదని అనెను. అందుకు ముహమ్మద్ ఇట్లు సమాధానిమిచ్చిరి. ఏది ఏమైనా మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించితిమి. ఈ సంస్థ ఫలితమెట్లుండునోనని మేము వేచిఉన్నాము. కాని నీవు రుణమిస్తావా లేదా చెప్పు. కాఅబ్ ఇట్లనెను. ఇస్తాను కాని ఏదైనా వస్తువు కుదువ పెట్టాలి. ఏమిటని ముహమ్మద్ అడిగిరి. తమ స్త్రీలను కుదువ పెట్టండని ఆ దుర్మార్గుడనెను. కోపమును దిగమింగుకొని ముహమ్మద్ ఇట్లనిరి. నీ లాంటి వ్యక్తి వద్ద మేము మా స్త్రీలను ఎలా కదువపెట్టగలము. నీవు నమ్మకస్తుడివి కాదు. అటులైనచో తమ కుమారులను పెట్టండని అతడెను. ముహమ్మద్ ఇట్లనిరి. ఇది కూడ అసాధ్యమే. ఎందుకనగా మేము మా కుమారులను నీ వద్ద కుదువ పెట్టినచో అరబ్ వాసులందరి ఎత్తిపొడుపులను మేము భరించలేము. కాని నీవు దయతలచినచో మేము మా ఆయుధములను నీ వద్ద కుదుట పెట్టగలము. కాఅబ్ అందుకు ఒప్పుకొనెను. రాత్రికి వస్తామని ముహమ్మద్ బిన్ ముసల్లమ, వారి స్నేహితులు వెళ్ళిపోయిరి. రాత్రి కాగానే వీరు తమ ఆయుధములను తీసుకొని కాఅబ్ ఇంటికి చేరుకొనిరి. (ఎందుకనగా వారిప్పుడు బహిరంగంగా ఆయుధములను తీసుకొని వెళ్లే అవకాశము లభించెను.) మాట్లాడుచు అతన్ని ఇంటి నుండి బయటికి తీసుకొని ఒక వైపుకు వచ్చిరి. కొంచెం దూరము నడిచిన తరువాత అతన్ని తుదముట్టించుటకు సిద్ధముగా ఆయుధములు పట్టుకొని ఉన్న ఇద్దరు అనుచరులు అతన్ని తమ ఆధీనములోకి తీసుకొని ఖడ్గంతో వేటు వేయగా హతమైపోయెను. కాఅబ్ హతుడవగానే ముహమ్మద్ బిన్ ముసల్లమ తన స్నేహితులతో కలిసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని అతని హత్య గురించి సమాచారమిచ్చిరి. కాఅబ్ హత్య వార్త వ్యాపించినప్పుడు నగరములో ఉద్రిక్త పరిస్థితి నెలకొనెను. యూదులు చాలా ఉద్రేకమునకు గురైరి. రెండవ రోజు యూదుల ఒక బృందము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి మా నాయకుడు కాఅబ్ బిన్ అష్రఫ్ ఈ విధంగా హత్యకు గురైనాడని ఫిర్యాదు చేసినది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మాటలను విని ఇట్లనిరి. కాఅబ్ ఎటువంటి నేరములకు పాల్పడెనో మీకు తెలుసా? వాగ్దాన భంగము, యుద్ధమునకు ఉసిగొల్పుట, మోసము, అశ్లీల దూషనలు, హత్యా యత్నము వంటి కాఅబ్ అనేక నేరములను సంక్షిప్తముగా వారికి గుర్తు చేసిరి. కావున వారు విని భయపడి మౌనము పాటించిరి. అనంతరం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు కనీసం ఇకముందైనా శాంతియుతంగా వుండవలెను. శత్రుత్వము మోసము, కుట్రలకు పునాదులు వేయకుమని హెచ్చరించిరి. ఆపై ఇక ముందు భవిష్యత్తులో ఇలాంటి చోటు చేసుకోకూడదని యూదుల అంగీకారముతో ఒక క్రొత్త ఒప్పందము వ్రాయబడెను. ముస్లిములతో శాంతియుతంగా వుంటామని మోసము, కుట్రల పద్ధతల నుండి దూరముంటామని వారు క్రొత్తగా వాగ్దానము చేసిరి. (సీరతు ఖాతమున్నబీయ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం రచయిత, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం. ఏ పుట 466-470)

వారి మాటలను విని ముస్లిములు అతన్ని హతమార్చలేదని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనలేదు. అతని నేరములను లెక్కించిరి. దాని బాహ్య ఫలితమును వారికి తెలిపిరి. అనగా అతడు తన నేరముల వలన హత్యకు గురికావలసి యుండెను. వారు నిజమే చెప్పుచున్నారని యూదులు నమ్మినందుకే వారితో ఒప్పందము చేసుకొనిరి. తద్వారా ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా భవిష్యత్తులో శాంతియుత వాతావరణము ఏర్పడాలని, యూదులు ప్రతీకారమునకు దిగకూడదని, అనంతరం ముస్లిములు వారిని శిక్షించే పరిస్థితి ఏర్పడకూడదని క్రొత్తగా ఒప్పందము చేసుకొనిరి. అక్రమంగా హత్య చేయబడెనని యూదులు భావించినచో వారు ప్రతిఫలము అడిగేవారు. వారు అడగక మౌనము పాటించినందున అప్పటి చట్టము ప్రకారము ఇది సమంజసమేనని తెలియును. ఎందుకనగా అతడు పాల్పడుచున్న కుట్ర హత్య కంటే పెద్దది. ఇటువంటి నేరస్తునికి ఈ విధముగా శిక్ష పడవలసి వుండెను. నేను చెప్పినట్లు అప్పటి ఆచారము ప్రకారము ఇలాంటి వారికి ఇలాంటి శిక్షలనే విధించేవారు. మనము చూస్తున్న ఆచారము ప్రకారము కూడ ఎలాంటి అభ్యంతరానికి అవకాశము లేదని తెలియుచున్నది. ఇలా శిక్షించే అవకాశము చట్టపరంగా లేనిచో వాజ్యము వేసి బహిరంంగా ఎందుకు శిక్షించలేదని యూదులు ప్రశ్న లేవనెత్తేవారు. అతని హత్య పూర్తిగా సమంజసమేనని ఈ విషయము తెలుపుచున్నది. ఇదొక శిక్ష. నేటి తీవ్రవాదులు, ప్రభుత్వములు కూడ ఇటువంటి విషయముల నుండి తప్పుడు భావనలు తీసుకుంటున్నారు. ఇలా హత్య చేయడం సక్రమమేనని భావిస్తున్నారు. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన మొదటి విషయమేమనగా ఈ రకంగా కుట్రలు ఎక్కడా జరగడం లేదు. మోసమునకు పాల్పడని వారు కూడ హత్యకు గురగుచున్నారు. రెండవ విషయమేమనగా అక్కడ అతని కుటుంబానికి కాక నేరస్తునికి మాత్రమే శిక్ష విధించబడెను. కానిప్పుడు వీరు అమాయకులను హత్య చేయుచున్నారు. స్త్రీలను హతమార్చుచున్నారు. బాలురను హతమార్చుచున్నారు. అనేకులను వికలాంగులుగా మార్చుచున్నారు. ఏది ఏమైనప్పటికి నేటి చట్టముల ప్రకారాము ఇది సముచితము కాదు. అప్పుడా శిక్ష సరియైనదే, తప్పుని సరి అయినందుకు ప్రభుత్వమే విధించెను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్‌ను బనూ సులైమ్ మరియు ముజైనా తెగల నుండి దానములు వసూలు చేయుటకు పంపించేవారు. హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ వారి వద్ద 10 రోజులు బస చేసెను. అక్కడి నుండి తిరిగి వచ్చునప్పుడు బనూ ముస్తలిఖ్ వద్ద కూడ దానములు వసూలు చేయుటకు వెళ్ళిరి. అక్కడ కూడ వారు పది రోజులు బస చేసిరి. ఆ తరువాత వారు మదీనాకు తిరిగి వచ్చిరి. అదే విధముగా మరోక కథనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాద్ (రజి)ను యమన్ నుండి వచ్చిన సంపదను పంచిపెట్టుటకు నిశ్చయించిరి. తబూక్ యుద్ధములో వీరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమకు కాపాలదారుడిగా నియమించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 336. అబ్బాద్ బిన్ బషర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహరూత్ 1990) హజ్రత్ ఇబాద్

బిన్ బషర్ గొప్ప అనుచరులలో పరిగణించబడేవారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లు తెలిపిరి. అన్సార్‌లలో ముగ్గురు అందరికంటే ఉత్తములుగా వుండిరి. అనగా హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్, హజ్రత్ ఇబాద్ బిన్ బషర్.

హజ్రత్ ఇబాద్ బిన్ బషర్ ఇట్లు ఉల్లేఖించిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్లను ఉద్దేశించి ఇట్లనిరి. ఓ అన్సార్ వర్గీయులారా! మీరు నాకు షిఆర్ లాంటి వారు. (అనగా దుస్తులలో అన్నిటి కంటే లోపల శరీరమునకు అంటుకొని వుండేవి.) ఇతరులు పైన కప్పుకునే చద్దరు వంటి వారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీ తరఫున బాధకు గురి చేసే ఎటువంటి విషయము ఎదురుకాదని నాకు సంతృప్తి గలదు. హజ్రత్ ఇబాద్ బిన్ బషర్ యమామ యుద్ధములో 45 సం॥ల వయసులో అమరులైరి.


హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లు తెలిపిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా గృహములో తహజ్జుద్ నమాజ్ చదువుచుండిరి. మస్జిద్‌లో నమాజ్ చదువుచున్న అబ్బాద్ బిన్ బషర్ స్వరమును నేను వింటిని. ఓ ఆయిషా! ఇది అబ్బాద్ స్వరమా? అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అవునని నేను సమాధానమిచ్చితిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అల్లాహ్ అబ్బాద్‌ను కరుణించుము.

అదే విధముగా హజ్రత్ అనస్ (రజి) ఇలా తెల్పిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఒక అంధాకార రాత్రి వేళలో నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి వెళ్ళుచుండిరి. వారిలో ఒకరు హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్, నా దృష్టిలో మరొకరు హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్, వారి వద్ద రెండు లాంతరుల వంటివి గలవు. వాటి ద్వారా వారు కాంతిని పొందుచుండిరి. వారివురు వేరు వేరు మార్గాలను అనుసరించినప్పుడు ఆ రెండు దీపాలు ఒక్కొక్కరి చేతిలో కనిపించసాగెను. చివరికి అలా వారు తమ కుటుంబీకుల వద్దకు చేరుకొనిరి. (సహీ బుఖారి, కితాబు స్వలాత్, బాబ్ మూ హదీస్ 465) (సహీ బుఖారి, కిఆబు ష్షహాదత్, బాబ్ షహాదతుల్ ఉమయా హదీస్ 2655)

వీరు హుదైబియాహ్ ప్రయాణములో కూడ హుజూర్ (స) వెంట వుండిరి. ఈ ప్రయాణమును హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు ఇలా వ్రాసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సుమారు 1400 మంది అనుచరులు హిజ్రి 6వ సంవత్సరము, జుల్ ఖాయిదా మొదటి వారంలో సోమవారం ఉదయం మదీనా నుండి బయలుదేరినారు. ఈ ప్రయాణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి శ్రీమతి ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఉమ్మే సల్మా (రజి) గారు ఉండిరి. ఆ సమయంలో మదీనాకు అమీరుగా హజ్రత్ నుమైలా బిన్ అబ్దుల్లాహ్‌ను మరియు ఇమాముస్సలాత్‌గా గ్రుడ్డి వారైన అబ్దుల్లాబిన్ ఉమ్మే మక్తూమ్‌ను నియమించిరి. వీరందరు మదీనా నుండి 6 మైళ్ల దూరంలో మక్కా దారిలో గల జుల్ ఉలైఫా ప్రాంతానికి చేరుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ విశ్రాంతి తీసుకొని జొహర్ నమాజ్ సల్పి ఖుర్బాని ఇచ్చు ఒంటెలకు గుర్తులు పెట్టమని అనుచరులను ఆదేశించిరి. అలా సుమారు 70 ఒంటెల వరకు గలవు. హజ్ కోసం ధరించే ప్రత్యేక దుస్తువులను ధరించమని కూడ అనుచరులకు సూచించిరి. స్వయముగా హుజూర్ (స) కూడ ఎహరామ్‌ను ధరించిరి. ఆ తరువాత మక్కాలో గల ఖురైష్‌ల కార్యకలాపాలను తెలుసుకొనుటకు అనగా వారు అల్లరులు సృష్టించు ప్రయత్నంలో ఉన్నారా? లేకా వారి వారి పనులలో ఉన్నారా? తెలుసుకొనుటకు మక్కాకు సమీపంలో ఉన్నా ఖజఅ తెగకు చెందిన బుసర్ బిన్ సుఫ్యాన్‌ను సమాచార సేకరణ కొరకు ముందుగా పంపడం జరిగింది. ఆ తరువాత అందరు మక్కా వైపు ప్రయాణించడం ప్రారంభించిరి. ముందు జాగ్రత కొరకు ఇంత పెద్ద ముస్లిం సంఘటితమునకు రక్షణగా అబ్బాద్ బిన్ బషర్ నాయకత్వంలో 20 మంది సైనికులతో కూడిన ఒక కూటమిని కూడ ముందుగా పంపడం జరిగింది. అలా కొన్ని రోజుల ప్రయాణం తరువాత మక్కాకు ఒక్క రోజు దూరంలో గల ప్రాంతమైన ఉసఫాన్‌కు చేరుకోగానే సమాచార సేవకుడు వచ్చి మక్కా వారు చాలా ఆగ్రహంతో ఉన్నారు. మిమ్ములను అడ్డుకొనుటకు గట్టి పట్టుదలతో ఉన్నారని, మరి కొందరైతే ఏకముగా తమ ఆగ్రహంను వ్యక్తపర్చుటకు పులి చర్మాని కూడ ధరించారని, మిమ్ములను అడ్డుకోవడానికి యుద్ధానికి కూడ వారు సిద్ధముగా ఉన్నారని సమాచార మందించెను. అంతేగాకా ఖురైష్‌లు ఖాలిద్ బిన్ వలీద్ నాయకత్వంలో ఒక సహసవీరుల సైన్యంను కూడ ముందుగా పంపడం జరిగిందని తెలిసింది. ఖాలిద్ బిన్ వలీద్ అప్పటి వరకు ఇంకా ఇస్లాంను స్వీకరించలేదు. ఆ సైన్యం ముసల్మానులకు కొద్ది దూరంలోనే ఉన్నదని, అందులో అక్రమా బిన్ అబూ జహల్ కూడ ఉన్నాడని తెలుపడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ సమాచారం అందడంతో ఎదురుపడకుండా ఉండడం కోసం మరియు తమను తాము కాపాడు కొనుటకు అనుచరులకు మక్కాకు వెళ్ళు ప్రధానమార్గంను వదిలి కుడి వైపు గల మార్గము నుండి నుండి మక్కాకు చేరుకొనుటకు ప్రయత్నించుమని ఆదేశించిరి. ఆ ఆదేశానుసారం ముసల్మానులు కష్టమైన మార్గమును ఎంచుకొని , ఇబ్బందులు పడుచూ సముద్ర అంచునుండి మక్కా వైపు ప్రయాణించసాగిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ పుట 749-750) అలా వారు హుదేబియ్యాకు చేరుకొనిరి. ఆ తరువాత హుదేబియ్య సంఘటన చోటు చేసుకున్నది. అనగా సమాచారాన్ని సేకరించుటకు ఒక చిన్న పాటి సైన్యమును పంపిన వారిలో హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ కూడ గలరు. వారిపై హుజూర్ (స) చాలా నమ్మకం ఉండేది.

హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ (రజి) హుదైబియహ్ సందర్భమున తీసుకోబడిన బైఅతె రిజ్వాన్‌లో కూడ పాల్గొనిరి. అదే విధముగా జాతుర్రిఖా సంఘటన గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చోట రాత్రివేళ బస చేసిరి. ఆ సమయంలో గాలి వీస్తుండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక లోయలో నిద్రకు ఉపక్రమించిరి. ఆ సమయమున నేడు మా కొరకు పహారా ఎవరిస్తారని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగినప్పుడు హజ్రత్ ఇబాద్ బిన్ బషర్, హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ ఇద్దరు మేము పహారా ఇస్తామని ముందుకు వచ్చిరి. అయితే అబ్బాద్ బిన్ బషర్ ముందుగా నేను పహారా ఇచ్చెదను, కావున నీవు వెళ్ళి పడుకొనుము, మధ్య రాత్రి నుండి నీవు పహారా ఇవ్వుము నేను పడుకుంటాని అమ్మార్ బిన్ యాసిర్‌కు నచ్చజెప్పిరి. అలా అమ్మార్ బిన్ యాసిర్





పడుకోగానే అబ్బాద్ బిన్ బషర్ నిలబడి నమాజ్ చేయడం ప్రారంభించెను.

మరోవైపు నజద్ ప్రాంతవాసులు చేసిన దౌర్జన్యానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఒంటరి మహిళలను బంధించమని ఆదేశించిరి. ఆ సమయంలో ఒక మహిళ భర్త అక్కడ లేనందున ఆ మహిళను కూడ అల్లరులు సృష్టించినవారిలో ఒకరుగానే భావించి బంధించి తీసుకరావడం జరిగింది. కాని అతడు తిరిగి వచ్చే సరికి అతని భార్యను ముసల్మానులు బంధించి తీసుకవెళ్ళినట్లు అతనికి తెలియగానే అతడు ఆ సమయంలో నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నష్టమును కల్గించెదను, లేదా వారి అనుచరుల రక్తంను ప్రవహింపజేయుదనని ప్రతిజ్ఞ పూనెను. ఆ క్రమములోనే అతడు ముసల్మానులను వెంబడిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రిస్తున్న ఆ లోయ వద్దకు చేరుకొనెను. అతడు ఆ లోయకు సమీపంనకు చేరుకోగానే అతడికి హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ కనిపించెను. వారిని చూసి ఇతడు నా శత్రువు పహారా కాస్తున్నడని గ్రహించి, వారిపైకి బాణముతో దాడి చేయగా అది అబ్బాద బిన్ బషర్ శరీరములోకి చొచ్చుకొని వెళ్ళినది. ఆ సమయంలో హజ్రత్ ఇబాద్ బిన్ బషర్ నమాజ్ చదువుచుండిరి. వారు ఆ బాణమును తీసి ప్రక్కకు విసిరివేసి మరల నమాజ్‌లోనే నిమగ్నమైనారు. అతడు రెండవ బాణము వేయగా అది కూడ వారి శరీరములోకి చోచ్చుకొని పోయినది. దానిని కూడ వారు తొలిగించుకొనిరి. ఆ తరువాత మూడవ బాణము వేయగా హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ యొక్క రక్తం చాలా వరకు కారిపోయినది. అప్పుడు వారు నమాజ్‌ను పూర్తి చేసి హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్‌ను నిద్ర లేపిరి. హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ గాయాన్ని చూసి నీవు ముందే నన్నెందుకు లేపలేదని అమ్మార్ ప్రశ్నించగా నేను కహ్ఫ్ అధ్యాయము పఠించుచుంటిని. అందుకే నమాజ్ వీడదలచలేదని సమాధానమిచ్చిరి. (సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 368-369, ఘజ్వా జాతుర్రికా, దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్రూత్ 2002) ఇది అనుచరుల ప్రార్థనల ప్రామాణికము.

హజ్రత్ అబూ సయీద్ కుద్రీ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నేను హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ ఇలా తెల్పుచుండగా విన్నాను. ఓ అబూ సయీద్! నేను రాత్రి స్వప్నంలో నా కోసం ఆకాశం తెరవబడుటను, మూసివేయుటను చూశాను. మరల వారిట్లనిరి. ఇన్ షా అల్లాహ్ నాకు అమరత్వం లభించును. అందుకు నేను దేవుని ప్రమాణం నీవు శ్రేయస్సును చూసావని సాక్ష్యమిచ్చితిని. హజ్రత్ అబూ సయీద్ కుద్రి (రజి) మరల ఇట్లనిరి. మీరు శత్రువుల ఖడ్గములను విరగగొట్టుమని హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ అన్సారులను ప్రోత్సహించు చుండగా నేను చూసాను. అలా వారు అన్సారులలోని 400 మందిని తీసుకొని వేరుగా యుద్ధము చేయసాగెను. వారిలో ఇతరులెవరు లేకుండెను. వారికి నాయకత్వంగా హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్, హజ్రత్ అబూ దుఖానా, హజ్రత్ బరాఅ బిన్ మాలిక్‌లు ఉండిరి. వీరందరు బాబుల్ హదీఖా అనే ప్రాంతానికి చేరుకొని ఎంతో ధైర్యముగా పోరాడిరి. ఆ యుద్ధములో హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ వీరమరణం పొందిరి. నేను వారి ముఖముపై చాలా ఖడ్గపు గాయాలను చూశాను. వారిని కేవలం వారి శరీరం ద్వారనే గుర్తించినాము.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 336-337, అబ్బాద్ బిన్ బషర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్రూత్ 1990)

మరో అన్సారి అనుచరుడు హజ్రత్ సవాద్ బిన్ ఘుజి రజియల్లాహు తఆలా వుండిరి. బనూ అది బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్, ఖందక్ ఆ తరువాతి యుద్ధములలో వారు పాల్గొనిరి. బదర్ యుద్ధములో వారు ఖాలిద్ బిన్ హష్షామ్ మఖ్జూమిని బంధించిరి. మరో కథనములో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఖైబర్‌నకు ఆమిల్‌గా నియమించిరి. అక్కడి మంచి నాణ్యమైన ఖర్జూరములు తీసుకొని వచ్చిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారితో సాధారణ ఖర్జూరములు రెండు సేర్లు ఇచ్చి మంచి ఖర్జూరములు ఒక సేరు కొనిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 590 సవాద్ బిన్ ఘజియ (రజి), ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్రూత్)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో బదర్ యుద్ధమును గూర్చి తెలుపుచూ హజ్రత్ సవాద్ అదృష్టమును, ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం పట్ల వారికి ఉన్న అభిమానమును గూర్చి ఇలా తెల్పినారు. హిజ్రి రెండవ సంవత్సరము రమజాన్ మాసపు 17వ తేదిన జుమఅ రోజు వచ్చినది. క్రీ.శ ప్రకారం అది మార్చి 14, 623వ సంవత్సరము. ఉదయం త్వరగా మేలుకొని అందరి కన్న ముందుగా నమాజ్ సలుపెను. ఆ తరువాత దేవుని దాసులందరు ఖాళీ మైదానంలో ఏకేశ్వరుడి సన్నిధిలో మొకరిల్లిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జిహాద్‌ను గూర్చి ఒక ప్రసంగం చేసిరి. కొంచం తెల్లవారు చుండగా హుజూర్ (స) ఒక బాణమును తీసుకొని ముసల్మాను సైనికుల వరసలను సరిదిద్దుచుండిరి. సవాద్ పేరు గల ఒక అనుచరుడు వరసకన్న కొంచం ముందుకు వచ్చి నిలబడెను. హుజూర్ (స) వారిని బాణముతో వెనుకకు జరుపుచూ వరసను చక్కబెట్టుచుండిరి. ఆ క్రమములో అనుకోకుండా హుజూర్ (స) చేతిలో గల విల్లు అంచున గల కర్ర ఆ అనుచరుని చాతికి తగిలినది. అతడు ధైర్యముతో ఇలా అనెను. ఓ అల్లాహ్ ప్రవక్త! అల్లాహ్ తాలా మిమ్ములను న్యాయముతో, సత్యముతో అవతరింపజేసెను. కాని మీరు నన్ను అనకారణంగా బాణముతో కొట్టిరి. అల్లాహ్ ప్రమాణము నేను ప్రతీకారము తీసుకొంటానని హజ్రత్ సవాద్ అనిరి. ఆ సమయములో అనుచరులందరు సవాద్‌కు ఏమైంది? ఇలా ఎందుకు మాట్లాడుచున్నాడని ఆశ్చర్యమునకు గురి అయినారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం ఎంతో ప్రేమతో ఓ సవాద్! నీవు కూడ నన్ను బాణముతో కొట్టుమని అనిరి. వారు తమ చాతిపై నుండి వస్త్రము తొలగించిరి. సవాద్ అతి అభిమానముతో ముందుకు వెళ్లి వారి చాతిని ముద్దాడిరి. సవాద్! నీకేమైనదని నవ్వుచూ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అతడు గద్గధ స్వరముతో ఓ అల్లాహ్ ప్రవక్త శత్రువు ముందున్నాడు. ఇక్కడి నుండి ప్రాణాలతో బయటపడతామో లేదో తెలియదు. వీర మరణం పొందే ముందు నా శరీరమును మీ పవిత్ర శరీరమునకు తాకించాలని, ముద్దాడాలని నేను కోరుకుంటినని అనిరి. అందుకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మేలు కొరకు దుఆ చేసిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ పుట 357-358)(అసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 590 సవాద్ బిన్ ఘజియ (రజి), ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్రూత్)

ఆ అనుచరులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న ప్రేమ కూడ చాలా ఆశ్చర్యకరమైనది. ఇలాంటి సంఘటనయే హజ్రత్ ఉకాషా విషయంలో ఎదురైనది. అది కూడ చాలా సంవత్సరాల తరువాత. కాని ఇది ప్రారంభకాలపు సంఘటన. వీరు ఎల్లప్పుడు ఎప్పుడు అవకాశం దొరుకుతుంది, ఏ విధముగా తమ అభిమానాన్ని హుజూర్ (స) పట్ల వ్యక్తపర్చాలని ఎదురు చూస్తుండేవారు. అంతేగాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి శుభములను కూడ పొందాలని చూసేవారు.

ఈ ప్రకాశించు తారల స్థాయి అంతస్థులను అల్లాహ్ పెంచుగాక! అరబి ప్రవక్త ప్రేమాభిమానమును అర్థము చేసుకొను భాగ్యము మనకు కూడ కలిగించుగాక!

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

(2వ పేజి తరువాత చదువుము)

ఆమె ధనము వలన లేదా ఆమె వంశము వలన లేదా ఆమె సౌందర్యము వలన లేదా ఆమె ధార్మికత వలన. కాని నీవు ధార్మికత గల మహిళకు ప్రాధాన్యతనివ్వుము. (బుఖారి కితాబున్నికాహ్)

గౌ॥ శ్రోతలారా! మన ఏ అహ్మదీ కుటుంబములలో వివాహ సంబంధములు కుదుర్చుకునేటప్పుడు ధర్మమునకు బదులు ప్రాపంచిక అసత్య ప్రమాణాలకు, అహంకారములకు ప్రాధాన్యతనిచ్చే వారు ఈ సూక్తుల పట్ల చాలా గ్రహించి, వాటిని పాటించవలసిన అవసరమెంతైనా గలదు. గౌ॥ అనుచరులు ఏ విధముగా దైవాదేశములు, హ్రజత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముల వెలుగులో స్వతంత్ర పురుషులు, మహిళలను వదిలి బానిస పురుషులు, స్త్రీలను స్వీకరించినారో గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. ఎలా కన్య అన్యారాధ మహిళలను వీడి వితంతువులకు ప్రాధాన్యతనిచ్చిరి. దీని ఫలితముగా ఆరంభ కాలములో ముస్లిముల వివాహ సంబంధముల సమస్యలు పరిష్కారము కావడంతో పాటు ముస్లిములు స్వర్గమునకు ప్రతిరూపమైన కుటుంబములకు పునాది వేసిరి. స్వర్గముల సుగంధములను ప్రపంచమంతటా వ్యాపింపజేయుచు పోయిరి.

మరో ప్రియమన హదీసు గలదు. హ్రజత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హ్రజత్ అబూహాతిమ్ రజి తెలిపిరి. మీ వద్దకు ఎవరైనా వివాహ సంబంధము తీసుకొని వచ్చినప్పుడు అతని ధర్మబద్ధత, సద్గుణములు మీకు ఇష్టమున్నచో సంబంధము కుదుర్చుకొనుము. ఇలా చేయనిచో ప్రపంచములో కుట్ర, పీడనము ఏర్పడును. ప్రశ్నించు వ్యక్తి మరల ప్రశ్నించదలచెను. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు దీనినే తెలిపిరి. అనగా మీ వద్దకు ఎవరైనా వివాహ సంబంధము తీసుకొని వచ్చినప్పుడు అతని ధర్మబద్ధత, సద్గుణములు మీకు ఇష్టమున్నచో సంబంధము కుదుర్చుకొనువము ఇలా చేయనిచో ప్రపంచములో కుట్ర, పీడనము ఏర్పడును. (తిర్మిజి కితాబున్నికాహ్)

సయ్యిద్నా హ్రజత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పవిత్ర వచనములను వివరించుచు సయ్యిద్నా హ్రజత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"ధార్మికుడైన అబ్బాయితో సంబంధము కుదుర్చుకొనుము, ఎందుకనగా ఆర్థిక బలహీనత యున్నను ధర్మముపై స్థిరముగా యున్నచో అల్లాహ్ తఆలా ఆర్థిక స్థితిని మెరుగుపరుచునని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసినాడని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అందుకే అమ్మాయిలకు సంబంధములు వచ్చినప్పుడు ఎక్కువ తాత్సారము చేయకూడదు. ధార్మికత గురించి సంతృప్తి చెందినచో వివాహము చేయవలెను. ఇదే విధముగా అమ్మాయితో సంబంధము కుదుర్చుకుంటున్న సమయమున బాహ్య, ప్రాపంచిక స్థితిని చూడకుము, ఆమె స్థాయి అంతస్తును చూడక ఆమెలో పుణ్యము ఎంత మేరకున్నదో చూడుమని అబ్బాయిలను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి".

సయ్యిద్నా హుజూరె అన్వర్ ఇంకను ఇట్లనిరి.

"ఇటు వైపు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపవలెను. ఇప్పుడీ ఫిర్యాదులు చాలా ఎక్కువైనవి. అనగా అమ్మాయి గుణవంతురాలు, మంచిది, సత్ప్రవర్తన గలది, చదువుకున్నది, జమాఅత్ సేవా కార్యములలో కూడ పాల్గొంటున్నది. కాని అందం కొంచెం తక్కువున్నది లేదా ఎత్తు ఆమెను చూచేవారి ప్రమాణము మేరకు లేదు. కనుక మంది వస్తారు, చూసి వెళ్లిపోతారు.... ఈ విషయము వైపు ఇంతకు ముందు కూడ నేను సూచించినాను. చిత్రము, మిగతా విషయముల ద్వార కూడ అందము, ఎత్తు తెలిసిపోవును. కనుక ఇంటికి వెళ్లి అమ్మాయిలను చూచి వారిని ఇబ్బంది పెట్టవలసిన అవసరమేమున్నది. అందుకే ఈ విషయములను పరిగణించక ధార్మికతను చూడుమని అల్లాహ్ తఆలా ఆదేశము గలదు. అందుకే ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ సంతానమును రక్షించదలచినచో ధార్మికతను చూడుము. అమ్మాయిల ధార్మికతను పరిగణించినచో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలకు కూడ వారసులగుదురు. తమ సంతానమును కూడ ధర్మమును పాటించుచున్నట్లు చూడగలరు.... కొందరు సంబంధము వెతుకుతున్నప్పుడు బలిదానమునకు మేకను వెతికినట్లు అమ్మాయిని మరీ పరీక్షించి చూస్తారు. వివాహము ఒక ఒప్పందము. ఒకరి త్యాగమును వివాహమనరు, ఇది ఎటువంటి బంధనమనగా ఇరువురు పరస్పరం చేసుకునే త్యాగమునందురు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ రజి ఉల్లేఖించిరి. ప్రపంచ జీవితమునకు అవసరమున్న వస్తువు. గుణవంతురాలైన స్త్రీ కంటే గొప్ప జీవిత సామాగ్రి ఏమియును లేదు".

(ఇబ్నె మాజ, అబ్వాబున్నికాహ్ బాబ్ అఫ్జలున్నిసా)

"ప్రతి వస్తువును ప్రాపంచిక కోణముతో పరిశీలించే వారీ హదీసును గమనించవలెను. గుణవంతురాలైన స్త్రీ కంటే ప్రాపంచిక వస్తువుల మీ జీవితములో లేదు. గుణవంతురాలు మీ గృహమును రక్షించును, మీ సంతానమును కూడ గొప్పగా తీర్చిదిద్దును. ఫలితముగా మీరు ధార్మిక, ప్రాపంచిక ప్రయోజనములను పొందువారగుదురు".

శ్రోతాలారా! వివాహము సందర్భమున ప్రాపంచికుల ఆడంబరములను వీడి చూచినచో ఈ బంధమునకు ఇస్లాం ప్రత్యేక ప్రాముఖ్యతనిచ్చునని తెలియును. ఈ బంధము కొన్ని ప్రత్యేక ఉద్దేశములు కలిగియున్నది. ఈ ఉద్దేశములను పూర్తి చేయుటకు వివాహములోని ప్రతి సమస్యలో ఇస్లాం నిజమైన బోధనను దృష్టిలో యుంచుకొనుట తప్పనిసరి. ప్రాపంచిక ఆచారములను చూడక మనము ప్రతి కార్యమును అల్లాహ్ తఆలాను దృష్టిలో యుంచుకొని చేయవలెను. వివాహము ప్రాపంచిక ఒక ఆచారము మాత్రమే కాదు. ఒక దైవాదేశమని పాటించు విషయమును


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

తప్పక అర్థము చేసుకోవలెను. ఈ విషయమును హజ్రత్ ముస్లిహ్ రజి. ఎంతో ఆసక్తికరంగా తెలుపుచు ఇట్లనిరి.

"వాస్తవముగా ప్రజలు ఉద్ధేశరహితముగా పని చేయుటకు అలవాటు పడిపోయినారు. ఇలా తుదకు దుష్ప్రభావము ఏర్పడును. ఉద్దేశమును గమనించుచు ప్రతి పని చేసినచో ఎలాంటి నష్టము సంభవించదు. ఒక వ్యక్తి పని చేయుటకు ఇంటి నుండి బయలు దేరినప్పుడు అతను మార్గమధ్యములో ఆగక ఆ కార్యమును పూర్తి చేయును. కాని ఉద్దేశము నిర్ణయించుకొనని వ్యక్తి దారిలో నడుచుచుండగా ఎవరు ఎటు తీసుకెళ్లినా అటే వెళ్లిపోవును. వివాహముదీ ఇదే పరిస్థితి. దీని లక్ష్యములు, ఉద్ధేశములను ప్రజలు అర్థము చేసుకోరు. వివాహమునకు ఇస్లాం చాలా గొప్ప ఉద్ధేశములను నిర్ణయించెను. ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఏదో ఒక ప్రశ్నకు సమాధానము రాయనిచో ఆందోళనకు గురికారు. ఉత్తీర్ణులు కావాలనే ఉద్ధేశము లేని విద్యార్థులు ఒక్క ప్రశ్నకు సమాధానము రాకున్నా పరీక్ష గదిని విడిచి బయటకు వస్తారు".

(ఖుత్బా నికాహ్ 6 జనవరి 1922)

సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ రజి. ఇంకను ఇట్లనిరి. "బాహ్యరూపంలో వివాహము చాలా సాధారణమైన విషయముగా భావించబడును. కాని వాస్తవానికి ఇది మానవ జాతి మనుగడకు ఉపయోగపడును. ఇందుకు స్త్రీ పురుషులు కలుస్తారు. ఈ లక్ష్యమును చేరుటకు వివాహము జరుగును. ఇది ఎంత ముఖ్యమైన సమస్య అనగా అల్లాహ్ తఆలా సంబంధము తరువాత రెండవ నంబరున దీనిని పూర్తి చేయుట, దీనిని రక్షించుటయే. శాసనము దీనికి ఇంతో ప్రాధాన్యతనిచ్చెను. కాని చాలా మంది దీని ప్రాముఖ్యతను అర్థము చేసుకోరు. ఇందులో యున్న లాభములను పొందరు. వారి సామెత ఒక అమాయక బాలుని వలె గలదు. అతనికి ఒక సుందరమైన వజ్రము ఇచ్చినచో, అతనికి దాని విలువ తెలియనందున దానిని ఒక్క రూపాయికి కూడ ఇచ్చి వేయుటకు సిద్ధమగును. కాని అతనికి తెలిసినచో 10 వేల రూ॥లు ఇచ్చినను ఇవ్వడు. కనుక మన జమాఅత్ సభ్యులు వివాహ భావమును అర్థము చేసుకొని, పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను. వివాహము మానవజాతి మనుగడకు ఉపయోగపడును". (ఖుత్బా నికాహ్ 10 డిసెంబర్ 1921)

ప్రియమైన సోదరీమణులారా! ప్రగతి చెందిన నేటి కాలములో ఒక వైపు ప్రపంచ అభివృద్ధి అనగా ఫోన్, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రపంచమును ఒక గ్లోబల్ విలేజ్‌గా మార్చి వేయగా రెండవ వైపు ఇతరులతో పాటు అహ్మదియ్య సమాజములో కూడ వివాహ సంబంధముల విషయములో పలు లోపాలు ఏర్పడినవి. వీటిని మనము పూర్తిగా నిరాకరించలేము. నేడు మనమందరము కలిసి ఈ లోపాలను దూరము చేయుటకు ప్రయత్నించనిచో రాబోవు తరాలు అహ్మదియ్యత్ నుండి చాలా దూరము వెళ్లిపోవును. విశ్వాస పురుషుడు విశ్వాస స్త్రీతోనే వివాహము చేసుకోవాలని, విశ్వాస స్త్రీ విశ్వాస పురుషున్నే వివాహమాడాలని పవిత్ర ఖుర్‌ఆన్ స్పష్టముగా ఆదేశించెను. ఇందుకే ఏ అహ్మదీ అమ్మాయి ముస్లిమేతరునితో లేదా అహ్మదియేతరునితో వివాహము చేసుకొను ఆలోచన కూడ తన మనసులో రానివ్వకూడదు. అమ్మాయి కుటుంబీకులు లేదా బంధువుల తరపున ఈ విషయములో ఏదైనా ఒత్తిడి చేయబడుచున్నచో ఆ అమ్మాయి ధార్మిక బాధ్యత మేరకు జమాఅత్ వ్యవస్థను సంప్రదించవలెను. అల్లాహ్ తఆలా దయానుసారము అహ్మదియ్య ఖిలాఫత్ శుభముతో జమాఅత్‌లో వివాహ సంబంధముల గట్టి వ్యవస్థ గలదు. దీని ఆధ్వర్యములో వివాహ సమస్యలు ఎంతో అద్భుతంగా పరిష్కరించబడుతాయి.

దీని గురించి హదీసులో ఒక సంఘటన గలదు. "హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇట్లు తెలిపిరి. ఒక స్త్రీ భర్త చనిపోయెను. అతని ద్వారా ఆమెకు ఒక బాలుడు కూడ జన్మించెను. ఆ బాలుని చిన్నాన ఆ స్త్రీ తండ్రితో ఆమెను వివాహమాడుతానని అడిగెను. స్త్రీ కూడ ఒప్పుకొనెను. కాని ఆ స్త్రీ తండ్రి ఆమె ఇష్టమునకు వ్యతిరేకంగా మరో సంబంధము కుదుర్చెను. అప్పుడు ఆ స్త్రీ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఫిర్యాదు చేసెను. హుజూర్ ఆమె తండ్రిని పిలిచి ప్రశ్నించెను. ఆమె తండ్రి ఆమె మరిది కంటే మెరుగైన వ్యక్తితో ఆమె సంబంధము ఏర్పాటు చేసినానని అనెను. తండ్రి కుదిర్చిన సంబంధమును రద్దు చేసి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుని చిన్నానతో అనగా ఆ స్త్రీ మరిదితో ఆమె వివాహము చేయించిరి".

(ముస్నద్ ఇమాముల్ ఆజమ్-కితాబున్నికాహ్)

ఈ విషయము ద్వారా పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను సదా దృష్టియందుంచుకొనుట తల్లుల, అమ్మాయిల కర్తవ్యము. అల్లాహ్ తఆలా మనందరిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో పుట్టించినందున ఈ విషయమును సదా గుర్తుంచుకొనుము. ఈ కాలపు ఇమామ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించే అనుగ్రహము కల్పించి అల్లాహ్ తఆలా మనపై ఉపకారము కూడ చేసెను. కనుక మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము అవతరించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యతిరేకుల కుటుంబములలో మన వివాహములు జరుగుటను మనమెలా సహించగలము. ఈ బోధనలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుట మనలోని ప్రతి ఒక్క అహ్మదీ తల్లి బాధ్యత. ఈ బోధనల ప్రకారము వివాహమాడుటకు ప్రయత్నించు కర్తవ్యము ప్రతి అహ్మది అమ్మాయిపై గలదు.

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"నికాహ్, వివాహము ఒక ప్రాపంచిక అవసరమును పూర్తి చేయడమే గాక ఒక ధార్మిక అవసరము కూడ. బాలుడు బాలిక తమ సంబంధమును ఏర్పరచుకున్నప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశముల నుండి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికిచ్చిన ఆదేశములలో పదే పదే దైవ భీతిని అనుసరించుము, దైవ భీతిని అనుసరించుమని గలదు. కనుక ఇదొక ప్రాపంచిక ఉద్దేశమే కాదు, ఇందులో ఒక ప్రత్యేక ఉద్దేశము గలదు. అది దైవ భీతిని పాటించుచు అల్లాహ్ తఆలా అభీష్టమునకు కూడ కారణమగును. భావి తరాలను కూడ ధర్మము వైపునకు ఆకర్షించును. అల్లాహ్ తఆలా అభీష్టము పొందుటకు సూచించును.

సంబంధములు దైవ భీతితో కొనసాగునని ప్రతి బాలుడు, బాలిక గుర్తుంచుకోవలెను. ఒకరు మరొకరి మనోభావాలను గౌరవించుటయే దైవభీతి. పరస్పర బంధువుల మనోభావాలను గౌరవించగలరు. సత్యమును పాటించుము. తమ సంతానము పట్ల కూడ ఈ విషయమును దృష్టి యందుంచుకొనుము. మనము సత్కార్యములపై నిలిచినచో, అల్లాహ్ తఆలా అభీష్టము పొందువారైనచో పరలోకములో ఈ ప్రపంచ పుణ్యములే మనకు ఉపయోగపడును". (ఖుత్బా నికాహ్ 9 ఫిబ్రవరి 2014)

వివాహ సంబంధముల గురించి ప్రాథమిక విషయములను సూత్రపాయంగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహ సందర్భమున నిర్వహించబడు వివిధ దురాచారముల పట్ల ముస్లిం సమాజమునకు గొప్పగా మార్గదర్శనము చేసిరి. దీని ఉదాహరణ మరెక్కడా లభించదు.

వివాహ పద్ధతి, ఈ సంతోషకర సందర్భమున బాలుడు, బాలిక తరపున చేయబడు ఆచారముల గురించి ఇక్కడ చర్చించుకోవలసిన అవసరమున్నది.

శ్రోతలారా! వివాహ సమస్యల గురించి వివాహము కుదిరిందనుటకు నిశ్చితార్థం ఒక గుర్తు. దీని గురించి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసిట్లు గలదు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరని హ్రజత్ ఇబ్నె ఉమర్ రజి ఉల్లేఖించిరి. మీలో ఎవరు కూడ తమ సోదరుని వ్యాపారము మీద వ్యాపారము చేయకూడదు. ఒక మహిళకు ఎవరైనా వివాహ సందేశము పంపగా ఆ మహిళ అంగీకరించిన తరువాత మీలో నుండి మరెవ్వరు ఆమెకు వివాహ సందేశము పంపకూడదు". (జామి తిర్మిజి అబ్వాబుల్ బుయూ)

ఇదే విధముగా మరో హదీసు ప్రకారము హ్రజత్ ముఘీరహ్ రజి ఇట్లు తెలిపిరి. వారొక చోట వివాహ సంబంధము కొరకు సందేశము పంపగా ఆ అమ్మాయిని ఒక సారి చూసుకో. ఎందుకనగా ఇలా చూడడంతో ఆమెకు నీకు మధ్య ఏకాభిప్రాయము, ప్రేమానురాగము పెరిగే అవకాశముండునని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి.

(తిర్మిజి కితాబున్నికాహ్)

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "ఈ అనుమతిని కూడ సమాజములో నేడు ప్రజలు తప్పుడు విధముగా అర్థము చేసుకున్నారు. దీని అర్థములో ఎప్పటికి విడిగా కూర్చొనుట, విడిగా విహారము చేయుట, వేరే నగరములకు వెళ్ళడంలో అభ్యంతరమేమి లేదని భావించినారు. గృహములలో కూడ గంటల కొద్ది విడిగా కూర్చోవడం భావ్యము కాదు. దీని భావమేమనగా ఎదురెదురుగా వచ్చి ముఖము చూచినచో ఒకరు మరొకరిని అర్థము చేసుకొనుటలో సౌలభ్యము ఏర్పడును. మాట్లాడుచున్నప్పుడు కొన్ని చర్యలు తెలిసిపోవును. నేడు కటుంబీకులతో కలిసి కూర్చొని భుజించుటలో కూడ ఎలాంటి అభ్యంతరము లేదు. భుజించు సమయమున కూడ ఇరువురి చాలా చర్యలు, అలవాట్లు బహిర్గతమగును. ఇష్టము లేని ఏదైనా విషయమున్నచో తరువాత వివాదములు జరిగే కంటే ముందే తెలిసిపోవడం మంచిది. మంచి విషయములైనచో ఏకాభిప్రాయము, ప్రేమానురాగము ఈ బంధమును లేదా వివాహ సంబంధమును మరింత బలపరచును. ఇస్లాం బోధన ఒక నిర్దిష్టమైన బోధన. ఎలాంటి అతి తక్కువ లేదా మితిమీరి లేదు. దీనినే పాటించవలెను. దీనితోనే సమాజములో శాంతి ఏర్పడును. సమాజ పీడనములు దూరమగును".

(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 934,935)

ఇదే విధముగా వివాహ సందర్భమున ఆనందము వ్యక్తము కావలెను. కనుక ఈ సందర్భమున మంచి పవిత్రమైన పద్యములు పాడవచ్చును. దీని గురించి ఒక హదీసు గలదు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇట్లు తెలపిరి. హ్రజత్ ఆయిషా రజి తమ అన్సార్ బంధువులలోని ఒకరి వివాహము జరిపించిరి. అక్కడికి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వచ్చిరి. మీరు వధువును సాగనంపినారా అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. ఇంకా పంపలేదని హ్రజత్ ఆయిషా రజి బదులిచ్చిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అన్సార్ ప్రజలు పాటలను ఇష్టపడతారు. మీరు వధువుతో ఒక వ్యక్తిని పంపినచో బాగుండును. అతడు మేము మీ వద్దకు వచ్చినాము, అల్లాహ్ మిమ్ములను సుఃఖ సంతోషాలతో వుంచుగాక అని పాడి చెప్పును.

ఇదే విధముగా వివాహ మహోత్సవము సందర్భమున మన సమాజములో గోరింటాకు ఆచారము నిర్వహించబడును. దీని గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"దీనికి కూడ చాలా ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది. ఈ సందర్భమున విందులు ఇవ్వబడును. కార్డులు ముద్రించబడును. వేదికలు అలంకరించబడును. ఇంతే కాక చాలా రోజుల వరకు విందులు జరుగును. వివాహము కంటే ముందే ప్రారంభమగును. ... నేడు ఇన్ని రకాల నిన్న ఇన్ని రకాల వంటకాలు చేసినారని చర్చ జగురును. ... అహ్మదియేతరులు వీటిని చేస్తూనే యున్నారు. ఇప్పుడు కొందరు అహ్మదీయుల గృహములలో కూడ చాలా అధికముగా ఈ పనికిమాలని, అర్థరహిత ఆచారములను పాటించుచున్నారు లేదా కొన్ని కుటుంబములు ఇందులో పాల్గొంటున్నవి. ... గోరింటాకు సందర్భమున అవసరాన్ని మించి ఖర్చు చేయుట లేదా పెద్ద పెద్ద విందులు మనము చేయకూడదని నేనింతకు ముందు కూడ సూచించినాను. ... ఈ పనికిమాలిన, అర్థరహిత ఆచారములను అనుసరించకుము, వీటికి ముగింపు పలకండని నేనిప్పుడు స్పష్టముగా తెలుపుచున్నాను". (ఖుత్బా జుమా 15 జనవరి 2010)

వివాహము గురించి ఇంకా సయ్యద్నా హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి. "వివాహ వేడుక కూడ ధర్మములోని ఒక భాగమే. అందుకే మీరు వివాహము చేసుకొనుటకు ఆలోచించినప్పుడు ధార్మికత ఎక్కువ యున్న అమ్మాయి, సంబంధమునకు అధిక ప్రాధాన్యత నివ్వుమని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. కనుక వివాహము ఆనందమును వ్యక్తపరచుట, ఇది మా స్వంత కార్యమని అనుట పొరపాటగును. ... నేనింతకు ముందు చెప్పినట్లు ప్రపంచమును పూర్తిగా వీడి ఒక మూలకు కూర్చొమ్మని ఇస్లాం చెప్పలేదను విషయము సరియైనదే. కాని ప్రపంచములో నిమగ్నమై ధర్మమును పూర్తిగా మరచిపొమ్మని కూడ ఇస్లాం చెప్పలేదు. వివాహము కేవలం అల్లరి, అలంకరణ, ఆట పాటలు మాత్రమే అయినచో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నికాహ్ ఖుత్బాలో అల్లాహ్ తఆలా ప్రశంసతో మొదలై దైవ భీతిని అవలంబించవలెనని సూచించేవారు కాదు. వాస్తవానికి వివాహము గురించి ప్రతి ఉపదేశము, మార్గదర్శనమునకు పునాది దైవ భీతియే. మధ్యేమార్గమును అవలంభించుచు సక్రమమైన విషయములను ఇస్లాం అనుమతించినది. వాటి హద్దులోనే యుండవలెను. ఈ అనుమతితో అక్రమ లబ్ది పొందకూడదు. ధర్మములో పీడనము ఏర్పడే విధముగా హద్దులు దాటరాదు". (మషఅలె రాహ్ సంపుటి 5 భాగము 3 పుట 152,153)

(రాబోవు సంచికలో చదువుము)

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

నూరుల్ ఇస్లాం వేళలు
ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు
ప్రతి శుక్రవారము సెలవు
టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131
ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యను గూర్చి వివరములు తెలుసుకోగలరు.
web: www.alislam.org,
www.ahmadiyyamuslimjamaat.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 23 AUG 2018 Issue No. 34

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## పేదల ధనపు సంరక్షణ:-

ఇస్లాంకు విజయము లభించిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధీనములో (పన్నుల రూపంలో) అధిక ధనము సమకూరేది. అట్టి ధనమును వారు అర్హులలో పంచిపెట్టేవారు. ఒకసారి ధనము మరియు ఖైదీలు అధికముగా సమకూరినప్పుడు హుజూర్ (స) కుమార్తె హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అనుహా వారి వద్దకు వచ్చి ఓ రసూలుల్లాహ్! విసురు రాయి విసిరి విసిరి నా చేతులు ఎలా గాయపడినవో చూడుము. మీ వద్దకు బంధీలై వచ్చిన వారిలో ఒక బానిసను లేదా బానిసరాలును ఇచ్చినచో వారు నాకు సేవకులుగా సహాయపడుదురని విన్నవించుకొనిరి. అందుకు హుజూర్ (స) ఓ నా కుమార్తె ఫాతిమా! నేను నీకు బానిసలు మరియు సేవకురాలు కన్న విలువైన ఒక విషయమును తెలుపనా? అని అడుగగా, హజ్రత్ ఫాతిమా (రజి) తెలుపమనిరి. అప్పుడు హుజూర్ (స) ఈ విధముగా తెలిపిరి. నీవు నిద్రకు ఉపక్రమించే ముందు 33 పర్యాయములు సుబ్హానల్లాహ్ 33 పర్యాయములు అల్ హందులిల్లాహ్ 34 పర్యాయములు అల్లాహ్ అక్బర్ అని చదువుము . ఇవి నీకు సేవకురాలు లేదా బానిస కంటే ఉత్తమమైనవి.

(బుఖారి కితాబుద్దావాత్ బాబ్ అత్తక్బీర్ వత్తస్బీహ్ ఇన్దల్ మనామ్)

మరొక సందర్భమున కొంత ధనమురాగానే వారు (స) దానిని పంచిపెట్టిరి. వారు పంచి పెట్టుచున్న సమయంలో ఒక నాణెము వారి చేతి నుండి పడిపోయి కనిపించలేదు. ఆ సందను వారు పంచుతున్న సమయం వరకు వారికి ఆ విషయం తెలియలేదు. వచ్చిన సంపధను పూర్తిగా పంచిపెట్టిన తరువాత వారు మస్జిద్‌కు వచ్చి నమాజ్ చదువించిరి. నమాజ్ ముగిసిన తరువాత అలవాటు ప్రకారం దైవ స్మరణలో నిమగ్నమయ్యే వారు, మరియు అనుచరులకు వారి అవసరాలు, సందేహాలను తెలుపుకునే అవకాశంను కల్పించేవారు. కాని ఆ రోజు వారు చాలా వేగంగా తమ ఇంటివైపు వెళ్ళిరి. అనుచరుల కథనము ప్రకారం హుజూర్ (స) ఎంత వేగంగా వెళ్ళిరనగా వారు మా భుజములను దాటుచూ తమ గృహములోకి వెళ్ళిరి. ఆ నాణెమును వెతికి, దానిని తీసుకొని వచ్చి ఆ నాణెమును ఒక అర్హునికి ఇచ్చి ఇట్లనిరి. ఈ దీనారు పడిపోయిన విషయంను నేను మరచితిని. నమాజ్ సల్పుచుండగా నాకు ఆ విషయం గుర్తుకు వచ్చింది. ప్రజల ధనము నా వద్ద ఉన్న సమయంలో నేను మరణించినచో అల్లాహ్‌కు నేను ఏమి సమాధానమును ఇవ్వగలను అనే ఆందోళన నాలో కల్గినది. అందుకే నేను త్వర త్వరగా ఇంటికి వెళ్లి ఈ నాణెమును తీసుకవచ్చితిని.

(బుఖారి కితాబుల్ కుసూఫ్ బాబ్ మన్ అహబ్బ తాజీలుస్సధ మిన్ యౌమిహి)

అన్నింటికన్న ముఖ్య విషయమేమనగా అధికులు తమ గౌరవము కొరకు తమ బంధువులలోనే తమ తమ ధనమును దానములు చేస్తుంటారు. కాని అలా చేసినచో అసలైన అర్హులు ఆ ధనమును కోల్పోవుదురు. అందుకే హుజూర్ (స) తమ బంధువు జనులకు ఆ సంపధ నుండి ఏమియు ఇవ్వకుండా అలా చేయడం సమంజసం కాదని తమ ఆచారణ ద్వారా నిరూపించిరి.

ఒక సందర్భమున వారి వద్దకు దానముగా కొన్ని ఖర్చురములు వచ్చినప్పుడు రెండు లేదా రెండున్నర సంవత్సరముల వయస్సు గల వారి మనుమడు హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహు అనుహు వారి ప్రక్కన కూర్చొని ఉండిరి. వారు ఒక ఖర్జూరమును నోట్లో వేసుకొనిరి. దానిని గమనించి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే వారి నోట్లో వ్రేలు పెట్టి ఆ ఖర్జూరమును తీసి ఇట్లనిరి. ఇది మన హక్కు కాదు. ఇది అల్లాహు దాసులైన నిరుపేదల హక్కు.

(బుఖారి కితాబుల్ కుసుఫ్ బాబ్ అఖజ సదఖతుత్తమ్ర)

**బానిసలతో సత్ప్రవర్తన:-**

బానిసలతో ఉన్నతముగా వ్యవహరించవలెనని వారు ఎల్లప్పుడు ఉపదేశించేవారు. ఈ విషయములో వారు ఇలా ఆదేశించిరి. ఎవరి వద్దనైన ఒక బానిస ఉన్నచో అతడు ఆ బానిసకు స్వేచ్ఛ కల్పించే స్థోమత లేకున్నచో ఏదైనా సందర్భములో కోపము వచ్చి బానిసను దండించినచో, దూషించినచో పరిహారముగాఅతనికి స్వేచ్ఛను కల్పించవలెను.

(ముస్లిం కితాబుల్ ఈమాన్)

అటులనే బానిసలకు స్వేచ్ఛ కల్పించే విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించుచూ సదా వారిట్లు ఆదేశించేవారు. ఎవడేని ఒక బానిసకు స్వాతంత్రమును ప్రసాదించినచో ఆ బానిస ఒక్కొక్క అవయవమునకు బదులు అతని ప్రతి అవయవముపై నరకాగ్నిని అల్లాహ్ నిషేదించును. మరల వారిట్లు బోధించేవారు. బానిసకు అతని శక్తి మేరకే పని చెప్పవలెను. అతనితో ఏదైనా పని తీసుకున్నచో అతను అవమానముగా భావించకూడదని అతనితో కలసి పనిచేయుమని ఆదేశించిరి. అతని వెంట ప్రయాణం చేసినచో అతనిని వాహనముపై ఎక్కించవలెను. లేదా వంతుల వారిగా వాహనమును ఉపయోగించుకోవలెను.

(ముస్లిం కితాబుల్ ఈమాన్)

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz